ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ** Regd. A-309

వేసవికాలానికి
అధునాతన ఆకర్షణ
ఎరిలిన్ షర్టులు, బుషర్టులు, బాలబాలికలకు దుస్తులు, మేడోళ్ళు జపులు ఫ్యాన్సీలు లభించునవి.
Mandal
సంటనగరాలలో అత్యంత ఆధునికమైన ప్రదర్శనశాల
హైదరాబాద్, స్టేషన్‌రోడ్, బృందావన్ ఎదుట
(A A)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వివాహములకు సరిక్రొత్త సరకులు
ఇప్పుడే వచ్చినవి
బనారస్, బెంగుళూర్ కంచి ధర్మవరం, సేలం కోయంబతూర్, మధుర మాధవరం గద్వాల చీరలు, కమ్మలు ఇతర వస్త్రములు సరసమైన ధరలకు అమ్మబడును.
తప్పక దయచేయ మనవి
జి. అచ్యుతం
బట్టల దుకాణం ఫోన్ - 45303
పత్తర్ గట్టి - హైద్రాబాద్

సంపుటి 5 : సంచిక 141 * సికిందరాబాద్ 22-2-1965 సోమవారం * 4 పేజీలు : 7 పైసలు

విభేదాల పరిష్కారానికి హింసతో కూడిన విధానాలు అనుచితం

అంగోలా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తత

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 21 (ఎ.పి.)

అంగోలా సరిహద్దు ప్రాంతాలలో కల్లోల పరిస్థితుల దృష్ట్యా పశ్చిమ కటాంగాకు ఒక పరిశీలనకుని పంపించాలని కాంగో సైనిక కార్యాయానికి విజ్ఞప్తులు చేరాయి. సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తత నెలకొన్నదని నిన్న రేడియో సందేశాలు వచ్చాయి.

"లేడ్ యూనియన్టు"లు, 'లుముంబా అనుకూలురు' సరిహద్దు ప్రాంతాలలోని గ్రామస్థులను రెచ్చగొట్టుతున్నారని మైనింగ్ కంపెనీ వర్గాలవారు తెలియజేశారు.

పోర్చుగీస్ అంగోలాలో కూడా తిరుగుబాటు కార్యకలాపాలు చెలరేగినవని వార్తలు వచ్చాయి.

పోర్చుగీస్ ప్రభుత్వం పక్షాన పోరాడిన ఒక దక్షిణాఫ్రికా సైనికుడిని తిరుగుబాటు దార్లు కాల్చిచంపారు.

అంగోలా తిరుగుబాటు దార్లు ఒక చోట జరిగిన పోరాటంలో 11 మంది పోర్చుగీస్ సైనికులను తుద ముట్టించారని అంగోలా స్వాతంత్ర్యోద్యమ సమాచార కేంద్రం ప్రతినిధి ఒకరు ఇక్కడ తెలియజేసారు.

ఇండొనీషియాలో తొలి అణురియాక్టర్ ప్రారంభోత్సవం

జకార్తా, ఫిబ్రవరి 20 (రాయిటర్)

పశ్చిమ జావాలోని బాండుంగ్‌లో అమెరికా సహాయంతో నిర్మించిన అణురియాక్టర్ కుఇండొనీషియా అధ్యక్షుడు సుకర్ణో నేడు అధికారికంగా ప్రారంభోత్సవం జరిపారు. జకార్తా సమీపంలో రష్యన్లు కూడా ఒకఅణు రియాక్టర్ ను ఇండొనీషియా కోసం నిర్మించి ఇస్తున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఎ. ఎన్. ఎస్)

ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనడానికిగాను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

దేశానికి, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు హానికలగగలదని ప్రధానిశాస్త్రి హెచ్చరిక

ఇండోర్, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

విభేదాల పరిష్కారానికి హింసాకాండకు పూనుకోవడాన్ని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గర్హించారు. బలవంతంగా నిర్ణయాలు తీసుకునేట్టు చేయడానికై హింసాకాండకు తలపడే పక్షంలో, దేశం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానం ఉన్నత ఆశయాలు లక్ష్యాలు ప్రమాదంలో పడగలదని అన్నారు.

అల్లర్లు, కల్లోలాలు, అశాంతి, హింసాకాండ, ఏ రూపంలో జరిగినా అది దేశానికి హాని చేయగలదని వివిధ జాతి నిర్మాణ కార్యక్రమాలకు గొట్టలిపెట్టుగాగలదని ఆయన అన్నారు.

ఇక్కడకు ఏడు మైళ్ళలో గల కస్తూరిబా గ్రామంలో కస్తూరిబాగాంధీ జాతీయస్మారకనిధిఏర్పాటుచేసిన మూడు రోజుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టినందుకు దక్షిణాదిన అనేకసంఘటనలు జరిగాయని ప్రధాని అన్నారు. ఇబ్బందులను తొలగించడానికి తన శాయశక్తులా ప్రయత్నించగలనని, దేశంలో కల్లోలిత పరిస్థితులను తాను సహించలేనని ఆయన అన్నారు

భారతదేశం వంటి భిన్నభాషాలుగల దేశాన్ని సమైక్యం చేయడానికి, సమర్థవంతమైన పరికరంగా ఉపకరించగల హిందీవంటి భాష అవసరమని ప్రధాని శాస్త్రి అన్నారు

అనేక సమస్యలపై విభేదాభిప్రాయాలు ఉన్నప్పటికి. ఎన్ని రెచ్చగొట్టే సంఘటనలు జరిగినప్పటికి, ఎట్టి పరిస్థితులలోనైనా దేశంలో శాంతిని కాపాడవలసిందిగా ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ఏ సమస్యపైనైనా, దేశంలోని ఏ ప్రాంతం ప్రజలైనా తమ విభేదాలను వ్యక్తపరచడానికై హింసాకాండకు పూనుకోవడం గృహాలను బొమ్మను దహనంచేయడం, దోపిడీలు చేయడం జాతీయ ఆస్తులను ధ్వంసంచేయడం, అనుచితమని ప్రధాని శాస్త్రి అన్నారు. హింసాకాండద్వారా బలవంతం చేసే మార్గాన్ని అనుచరించడం కూడా పొరపాటని అన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలియచేయడానికి అనేక అహింసా మార్గాలున్నాయని ప్రజలు తమ వ్యతిరేకతను తెలియచేయడానికై ప్రదర్శనలను, బహిరంగసభలను, ఉరేగింపులను నిర్వహించవచ్చునని సమస్యల పరిష్కారానికి హింసాకాండకు పూనుకోవలసిన అవసరం లేదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

దేశంలో భావసమైక్యాన్ని సాధించడంలో మహిళలు గొప్ప కృషి చేయగలరని యీ సమస్యపై నిధి కార్యకర్తలుదృష్టిని కేంద్రీకరించాలనిప్రధాని సూచించారు.

కస్తూరిబానిధిని ఏర్పాటుచేసి 20 సంవత్సరాలైనప్పటికి అఖిల భారత స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం సుమారు 400 మంది నిధి కార్యకార్యకర్తలు సేవికలు. కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలానయ్యార్, విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌదరం రామచంద్రన్, శ్రీమతి చెస్టర్ బౌల్స్ (అమెరికా కాయకారి సమితి) మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి, ముఖ్యమంత్రి డి.పి. మిశ్రా, ఇంకా అనేకమంది పార్లమెంటు సభ్యుల సమావేశానికి హాజరైనారు.

కస్తూరిబా గాంధీకి జోహార్లు

దేశంలో హిందీ నేర్చుకుంటున్న మహిళలసంఖ్య ఎక్కువని హిందీనేర్చుకోవడం పురుషులు స్త్రీలతో పోటీచేయలేరని ప్రధానిశాస్త్రి అన్నారు.

కస్తూరిబా గాంధీకి ప్రధానిశాస్త్రి జోహార్లుతెలుపుతూ ఆమె తన జీవితాన్ని ఆదర్శవంతం చేసుకున్నదని అన్నారు

1969లో మహాత్మాగాంధీ కస్తూరిబా గాంధీ శతజయంతి జరపడానికై ఒక పంచవర్ష ప్రణాళిక తయారుచేయవలసిందిగా నిధికి సూచించారు ఈ కార్యక్రమానికి ఇతోధికంగా విరాళాలు సేకరించవలసిందిగా వారికి ఉద్బోధిస్తూ ప్రభుత్వంకూడా ఉదారంగా సహాయం చేయగలదని శ్రీ శాస్త్రి హామీయిచ్చారు.

అంతకుముందు కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి నిధి ఉపాధ్యక్షులు రాలు డాక్టర్ సుశీలానయ్యర్ వివిధ రాష్ట్రాలలోను నిధి నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

గాంధీ శతజయంతికి ఒక పంచవర్ష కార్యక్రమాన్ని తయారు చేస్తున్నట్టు నిధి అధ్యక్షురాలు శ్రీమతి ప్రమీలా ధకర్సే తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

సమావేశ ప్రారంభోత్సవం తరువాత కస్తూరిబా గాంధీ ఫోటోల ప్రదర్శనాన్ని ప్రధానిశాస్త్రి తిలకించారు. మధ్యప్రదేశ్ ఖాది గ్రామోద్యోగ్ ఏర్పాటు చేసిన ప్రదర్శనానికి కూడా ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ శ్రీధరన్ రచించిన కస్తూరిబా జీవితచరిత్ర (తమిళం) ప్రతిని కార్యదర్శి ప్రధానికి బహూకరించారు. "సత్యశక్తియక" "లోకనీతి" అనే రెండు గ్రంథాలను ఆచార్య వినోబా భావేతరఫున ప్రధానికిబహూకరించారు.

ప్రధాని శాస్త్రి బయలుదేరి వెళ్ళేముందు మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, ప్రధాని శాస్త్రి నేడు భోపాల్ విమానాశ్రయంలో బయలుదేరినప్పటి నుండి ఇండోర్‌లో తిరిగి బయలుదేరే వరకుగల ఫోటోల అల్బమ్‌ను ప్రధానికి బహూకరించారు.

ఇండోర్‌లో స్వాగతం

ప్రధాని శాస్త్రి నేడు ఇండోర్ వచ్చినప్పుడు సుమారు 15 వేల మంది ఆయనకు ఘనస్వాగతం చెప్పారు.

శ్రీ శాస్త్రి విమానం దిగగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

విమానాశ్రయం నుండి కస్తూరిబా గ్రామపరుకు గల పదిమైళ మార్గం ఇరువైపులుగా జారులు తీరి ప్రధాని శాస్త్రికి స్వాగతం చెప్పారు.

ఒరిస్సా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, ఫిబ్రవరి 21 (యు.ఎన్.ఐ)

శ్రీ సదాశివ్ త్రిపాఠీ నాయకత్వాన కొత్తగా ఏర్పడిన ఒరిస్సా మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేసింది. రాజభవన్ వద్ద ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గవర్నర్ డాక్టర్ ఎ ఎన్ ఖోస్లా నిర్వహించారు.

బిరేన్ మిశ్రా మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉన్న శ్రీ నీలమణి రౌత్ రాయ్ ఉపముఖ్యమంత్రిగా ఉంటాయి.

నేడు ప్రమాణ స్వీకారం చేసిన ఈ మంత్రివర్గం ఎనిమిది మంది మంత్రులు, పదుగురు ఉపమంత్రులూ ఉన్నారు.

స్వాతంత్ర్య సమపార్జనానంతరం ఒరిస్సాలో ఏర్పడిన మంత్రివర్గాలలో ఇది ఎనిమిదవది. 1961లో మధ్యాంతర ఎన్నికలు జరిగిన అనంతరం ఇది మూడవది.

సూడాన్‌లో అఖిలపక్ష మంత్రివర్గం

ఖార్టూమ్, ఫిబ్రవరి 21 (రాయిటర్)

సూడాన్ ప్రధాని సెర్ ఎల్-ఖాతిమ్ ఖలీఫా నేడు నూతన అఖిలపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారు.

విప్లవాత్మక సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చాడని ఆరోపిస్తూ ఇటీవల మూడు పార్టీలు ప్రభుత్వం నుండి వైదొలగాయి. ఆ పైన ఖలీఫా కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది.

భాషా విషయంలో మద్రాస్ ప్రతిపాదన

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకురాగల సూచన

మద్రాసు, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ.)

ప్రముఖ న్యాయవేత్తలూ, మద్రాసీ ముఖ్యమంత్రి ఇటీవల సమావేశమై భాషా సమస్యపై రూపొందించిన ప్రతిపాదన ముసాయిదా ముఖ్య మంత్రుల సమావేశంలో చర్చకు రాగలదని భావిస్తున్నారు. ముఖ్యమంత్రుల సమావేశం ఈనెల 28వ తేదీన ఢిల్లీలో ప్రారంభం కానున్నది.

ఈ సమావేశంలో మద్రాస్ ప్రభుత్వానికి సలహా ఇచ్చే నిమిత్తం అన్నామలై యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ నేటి మధ్యాహ్నం ఢిల్లీ పయనమై వెళ్ళారు. మద్రాస్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన న్యాయవేత్తల సమావేశంలోకూడా ఆయన పాల్గొన్నారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించడానికి ముందు ఆ ప్రతిపాదనలో చెల్లడించడం జరగదని విమానాశ్రయం వద్ద ప్రతికా విలేకరులతో ప్రసంగిస్తూ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ అన్నారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో కేరళ తరఫున పాల్గొనే నిమిత్తం గవర్నర్ శ్రీ వి వి. గిరికూడా నేడు ఢిల్లీ వెళ్లారు.

మంత్రులు అధికారుల సంబంధాలు

కేంద్రానికి సమర్పించిన పరిపాలనా నివేదికలలో రాష్ట్రాల సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 యు.ఎన్.ఐ

ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ ఒరిస్సా, రాజస్థాన్, పూర్వపు బొంబాయి బెంగాల్ రాష్ట్రాలప్రభుత్వాలు సమర్పించిన పరిపాలనా సంస్కరణలను గురించిన నివేదికలలో అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతంగా అమలు చేయటానికి జిల్లా స్థాయి ప్రభుత్వ వ్యవస్థలను ప్రజాస్వామిక పద్ధతిపై పునర్వ్యవస్థీకరణకు పెచ్చు ప్రాముఖ్యాన్ని ఇచ్చినట్టు తెలుస్తున్నది

వికేంద్రీకరణతోబాటు సమన్వయం, వివిధ అధికారుల అధికారాలు నిర్వహణ స్పష్టమైన విధానంనిర్ణయించటం, నిర్ణయాలు ఏ స్థాయిలో తీసుకోవాల్సి ఉంటుందో నిర్ధారణ చేయటం ఈ పునర్వ్యవస్థీకరణలో పాటించవలసిన ముఖ్య సూత్రాలని ఆంధ్ర, బెంగాల్, పూర్వ బొంబాయి, రాష్ట్రాలు తమ నివేదికలో స్పష్టం చేశాయి.

రాష్ట్ర ముఖ్య మంత్రులు అత్యున్నత అధికారులుగా వ్యవహరించాలని ముఖ్య మంత్రుల విభాగాలు, శాఖలు రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాల సమన్వయానికి కేంద్ర విభాగాలుగా ఉండాలని తురకు వీరికి ఏ ఇతర కార్యనిర్వాక భాధ్యతలు ఉండకూడదని ఈ నివేదికలలో సూచించారు.

సమన్వయం, అజమాయిషీ రెండు ఒకని సరసన మరొకటి జోడుగా ముందుకు సాగాలని ఇవి రెండూ ఒకే నాణెముసరు బొమ్మా-బొరుసు లాంటివని ఈ నివేదికలలో పేర్కొన్నారు.

మంత్రులు విధాన నిర్ణేతలుగానూ కార్యదర్శులు సలహాదారులుగా వ్యవహరించాలని విధానం నిర్ణయించబడిన తరువాత ఈ విధానాన్ని అమలు చేయడానికి కార్యదర్శులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఈ నివేదికలలో సూచించారు.

మంత్రులు ఏమాట చెబితే ఆ మాటకు ఔననే పద్ధతి కార్యదర్శులకుఎప్పుడూ ఆమోదకరమైనదనీ స్వేచ్ఛగా నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను తెలియజేసే కార్యదర్శులు మంత్రులకు అవసరమని ఈ నివేదికలలో పేర్కొన్నారు.

విధానాల అమలుకాధ్యత కార్యదర్శులకు వదలివేయాలనీ దీనికి అవసరమైన అధికారాలను కార్యదర్శులకు దత్తంచేసి వారు ఈ అధికారాలను నిరాటంకంగా స్వేచ్ఛగా నిర్వహించనివ్వాలని కేరళ సమర్పించిన నివేదికలో సూచించారు.

పత్రికా ఒకశాఖ అధికారి, కార్యదర్శి ఆశాఖ వ్యవహారాలు విచ్ఛేదనకు ఒండొరులపై ఆధార పడవలసి వుంటుందనీ: సలహాలను ఇచ్చేహక్కు, సలహాలను అంగీకరించవలసిన బాధ్యత ఇరువురికీ సమానంగా కలవని కేరళ, పూర్వబొంబాయి, బెంగాల్ రాష్ట్రాలు తమ నివేదికలలో సవిస్తరంచేశాయి.

ఆంధ్రప్రదేశ్ నివేదిక మాతన పంథాను అనుసరించింది. ఈ చర్చను అధికారాలకు సంబంధించిన వివాదంగా రూపొందించారనీ, ఈ చర్చ ప్రభుత్వ శాఖ అధిపతి కార్యదర్శులలో మంత్రికి సలహాలు ఇవ్వటానికి ఎవరికి పెచ్చు అర్హతకలదనే విషయంలో వివాదంగా తయారయిందనీ, తుదకు ఈ చర్చను అసలు విషయం నుంచి తప్పించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ నివేదికలో పేర్కొన్నారు. ఉభయులనూ ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించటంలోనూ, ఉమ్మడి బాధ్యతలను నిర్వహించటంలోనూ, సెక్రటేరియట్ విభాగానికి, కార్యనిర్వహణ విభాగానికి ఎటువంటి వ్యవస్థాగత సంబంధాలు (వ్యక్తిగత సంబంధాలు కావు, ఉండాలనేది ముఖ్యమయిన సమస్య అని ఆంధ్రప్రదేశ్ నివేదికలో స్పష్టంచేశారు.

రాష్ట్ర స్థాయిలో పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించడంలో సెక్రటేరియట్ స్థాయిలోకేంద్రీకృత ఆజమాయిషీని యథాతథంగా కొనసాగించాలనీ. రాష్ట్రంలోనినూతన కార్యనిర్వాహక విభాగాలు, సంస్థలను కూడా కేంద్రీకరించాలనీ. ఈ సంస్థలకు కూడా ప్రాతినిధ్యంగల సమన్వయ విభాగాలను నెలకొల్పాలని ఈ నివేదికలలో సూచించారు.

లాటిటిల్లా ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం కాల్పులు

కరీంగంజ్, ఫిబ్రవరి 21 (పిటిఐ)

గత జనవరిలో తూర్పునున్న యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి అస్సామ్ తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని లాటిటిల్లా ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం మూడుసార్లు కాల్పులు జరిపినట్లు అధికార వర్గాలవారు నేడిక్కడ తెలిపారు.

ఈ నెల 10వ తేదీ, 13వ తేదీ 16వ తేదీలలో ఆ దళం కాల్పులు జరిపింది.

పరిస్థితిని సమీక్షించే నిమిత్తం కరీంగంజ్ నేడు సమావేశమయ్యారు. పోలీస్ అధికారి శ్రీ టి. యాదవ్ లాటిటిల్లా వెళ్ళారు.

అధికారభాషా చట్టసవరణపై ముఖ్యమంత్రులలో విభేదాలు

కేంద్ర న్యాయశాఖమంత్రి ప్రతిపాదనకు కొన్ని రాష్ట్రాల అనుకూలత మరికొన్నిటి విముఖత

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 (యు.ఎన్.ఐ)

అధికార భాషా చట్టానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ సూచించిన సవరణపై హిందీమాట్లాడని రాష్ట్రాల ముఖ్యమంత్రులలో కొంతమంది సుముఖత ప్రకటించగా మరికొందరు విముఖత ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఈ సవరణ ముసాయిదాను శ్రీ కామరాజ్ పంపగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రికి శ్రీ సేన్ పంపారు.

అధికార భాషాచట్టంలోని మూడవ సెక్షన్‌లో ఈ క్రింది అంశం చేరాలని సవరణ ముసాయిదా సూచిస్తున్నది:

"నిర్ణీత తేదీవరకూ కేంద్రస్థాయిలో అధికార కార్యకలాపాలకు వాడుతున్న ఇంగ్లీషును తొలగించ వలసినదిగా కోరుతూ రాష్ట్రాలలో ముఖ్యంగా హిందీ మాట్లాడని ప్రాంతాలలోఅడిసి రాష్ట్రాలలో కాలుగింట మూడువంతులకు చెందిన శాసనసభలు తీర్మానాలను ఆమోదించేవరకూ, కేంద్ర స్థాయిలో అధికార కార్యకలాపాలకు హిందీ కాక అదనంగా ఇంగ్లీషు వాడకం కొనసాగుతుంది"

దీనిపై ముఖ్యమంత్రులఅభిప్రాయాలను యు.ఎన్.ఐ. విలేకరులు సేకరించారు. ఈ ప్రతిపాదనను మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సవరణ ముసాయిదా పూర్తిగా ఆమోదయోగ్యమైనదని ప్రకటిస్తూ, హిందీమాట్లాడని రాష్ట్రాలలో పదింట తొమ్మిది ఆ విధంగా తీర్మానించినప్పటికీ, ఒక్క రాష్ట్రంలోనైనా ఇంగ్లీషును కొనసాగించాలని శ్రీ భక్తవత్సలం అన్నారు

ఈ సవరణ ముసాయిదాపై ఇంకెట్టి అభిప్రాయం వర్ణరచుకోలేదని హైదరాబాద్‌లోని యు. ఎన్. ఐ విలేఖరితో ముఖ్యమంత్రి అన్నారు.

హిందీ మాట్లాడని రాష్ట్రాలలో అత్యధిక భాగం ఇంగ్లీషు వాడకాన్నితో లగించాలని నిర్ణయించినప్పుడు ఇంగ్లీషును ఇంకా కొనసాగించే హక్కు ఏ ఒక్క రాష్ట్రానికీ ఉండరాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నిన్న ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పక్షాల వర్గాల ప్రతినిధుల సమావేశం అభిప్రాయపడింది.

అత్యధిక శాసనసభలు ఒక నిర్దిష్ట వైఖరి గైకొన్నప్పుడు దానిని వీటో చేసే అధికారం ఏ ఒక్క రాష్ట్రానికీ ఉండరాదనే వాదనలో బలం ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే ఈ విషయంలో తన అభిప్రాయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా ప్రకటించలేదు.

ఈ ప్రతిపాదనపై మరికొన్ని వివరాలు అందజేయవలసినదిగా ఆయన కోరారు.

ప్రస్తుత పరిస్థితిని మెరుగుపరచడానికి ఇది ఉపయుక్తం కాగలదని మైసూర్ ముఖ్యమంత్రి అన్నారు.

బొంబాయికి ఆఫ్ఘాన్ ప్రధాని రాక

బొంబాయి ఫిబ్రవరి 21 (యు ఎన్.ఐ)

ఆఫ్ఘాన్ ప్రధాన మంత్రి డాక్టర్ మహమ్మద్ యూసఫ్ నేటి ఉదయం ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన మహారాష్ట్రలో మూడురోజులు పర్యటిస్తారు.

రాష్ట్రంలో సిమెంటు ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21

ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి 1964 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి 1964 సెప్టెంబర్ 31 వ తేదీ వరకూ ఎట్టిలైసెన్సులు మంజూరు చెయ్యడం జరగలేదని ఈవేళ లోక్ సభలో శ్రీ దాజీ, శ్రీ వారియర్‌లు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ కేంద్రప్రభుత్వ పరిశ్రమలు సరఫరాశాఖ ఉపమంత్రి శ్రీ బుదెంబ్రి మిశ్రా తెలియచేశారు

ఎఱ్ఱగుంట్లలో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి రెండు పథకాలకూ, తొక్కల్లు, తాండూరు అమలాపురం, అసిఫాబాద్‌లలో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి మరో నాలుగు పథకాలకు ప్రభుత్వ ఆమోదం లభించిందనీ, దరిమిలా ఎఱ్ఱగుంట్లలో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ఉద్దేశించిన రెండు పథకాలలో ఒక పథకం రద్దు అయ్యిందనీ కేంద్ర ఉపమంత్రి తెలియజేశారు. 1961లో లైసెన్సు మంజూరు అయిన భువనగిరి ఫ్యాక్టరీతో సహా మిగతా పథకాలు అమలు విషయం శీఘ్రగా పరిశీలించబడుతున్నది.

దక్షిణవియత్నామ్‌లో ముఖ్య సేనాధిపతి ఖన్ పదవీచ్యుతి

సైగాన్, ఫిబ్రవరి 21 (రాయిటర్)

లెఫ్టినెంట్ జనరల్ ఎన్‌గుయెన్ ఖన్ స్థానే మేజర్ జనరల్ ట్రాన్ వాన్ మిన్ సాయుధదళాల అధిపతిగా నియమితుడైనట్టు హనోయ్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది

జనరల్ ఖన్ స్థానేమరొకరిని నియమిస్తున్నట్టు జారీచేసిన ఉత్తర్వులపై దేశాధిపతి ఫాన్ ఖుక్ సూ సంతకం చేసారు.

ఇటీవలే ఒక సాయుధ తిరుగుబాటు జరగడం సైగాన్‌కు ఉత్తర దక్షిణ ప్రాంతాల నుండిసేనలు జనరల్ ఖన్‌కు సహాయంలేవడంతో తిరుగుబాటుసమసిపోవడం జరిగింది.

సాయుధ మండలి సభ్యులైన 20 మందిలోనూ 15 మంది నిన్న ఖన్ పట్ల విశ్వాసరాహిత్యం ప్రకటించారు. పరిణామంగా అతడి పదవీచ్యుతి జరిగింది.

వియత్నామ్ రాజకీయాలలో గత సంవత్సరం జనవరి నెలనుండీ జనరల్ ఖాన్ ప్రముఖ పాత్రవహిస్తూవచ్చారు. ఐదే కొంతకాలంగా అతడిపట్ల అనుయాయులతో గౌరవభావం తగ్గడం జరిగింది

జనరల్ ఖన్ నిష్క్రమణపట్ల అమెరికన్ వర్గాలవారు ఆమోదం వ్యక్తపరిచారు.

జనరల్ ఖన్ లోగడ అమెరికా రాయబారి మాక్స్‌వెల్ టేలర్‌తో పేచీ పడటం జరిగింది.

హిందీవ్యతిరేకోద్యమం వెనుక స్వార్థరాజకీయ శక్తుల ప్రచ్ఛన్న హస్తం

18 మంది వరంగల్ విద్యార్థి నాయకుల సంయుక్త ప్రకటన

వరంగల్, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

వరంగల్ పట్టణంలోని వివిధ కాలేజీలు, హైస్కూళ్ళ విద్యార్థి నాయకులు 18 మంది ఒక పత్రికా ప్రకటన వెలువరుస్తూ ఇటీవల ఇక్కడ జరిగిన హిందీ వ్యతిరేక ప్రదర్శన స్థానిక విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాతిపదిక్యం వహించేదికాదని. కేవలం ఒక ప్రత్యేక వర్గానికి చెందినవారు మాత్రమే ఆ ప్రదర్శన జరిపారని విస్పష్టపరచారు.

రాజ్యాంగంలో పొందుపరచినప్రకారం దేశ అధికారభాష హిందీయేకావాలని హిందీ వ్యతిరేకోద్యమాన్ని రేకెత్తించింది స్వార్థపరులైన కొందరు రాజకీయ వాదులు మా ప్రమేయం లేకుండా ఇట్టి విచ్ఛిన్నకర ఉద్యమానికి తెరవెనుకనుండి నాటకమాడుతున్నవారిపై వీరవర్యులు గైకొనాలని వరంగల్ విద్యార్థి నాయకులు తమ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

నేపాలో పచ్చనేల రామరాజ్ పర్యటన

కాఠ్మాండు, ఫిబ్రవరి 21 (పి. టి ఐ.)

పచ్చనేల 14వ తేదీ నుండి 21వ తేదీవరకూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అస్సామ్‌లో సర్వటించనున్నారు. అస్సామ్‌లో ఆయన పర్యటించడం ఇదే ప్రథమం కేంద్రంలో మాజీ కేంద్ర మంత్రులు ఆయన పర్యటనలో పాల్గొంటారు.

బక్షిపై ఆరోపణలు విచారణ నేడే ప్రారంభం

జమ్ము, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

మాజీ ప్రధాని బక్షి గులామ్ మహమ్మద్‌పై ఆరోపణల విచారణకు నియమితుడైన న్యాయమూర్తి శ్రీ ఎన్. రాజగోపాల అయ్యంగార్ నేడు ఇక్కడికి వచ్చారు. విచారణ నేడు ప్రారంభమౌనుంది.

బక్షి గులామ్ మహమ్మద్, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులపైగల వివిధ ఆరోపణలపై శ్రీ అయ్యంగారు విచారణ చేస్తారు. మరో అయిదు నెలల్లో కమిషన్ నివేదిక సమర్పిస్తారని తెలుస్తున్నది.

ఒకే రాకెట్‌తో 3 ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 21 (రాయిటర్)

రష్యా నేడు ఒకే రాకెట్ సహాయంతో మూడు ఉపగ్రహాలను రోదసీలోకి ప్రయోగించింది. గతఆరుమాసాలకాలంలో రష్యా ఇట్టి ప్రయోగం జరపడం ఇది రెండవ పర్యాయం

కాస్మోస్ 54,55,56 అని పేరు కలిగిన ఈ స్పుత్నిక్‌లలో వాతావరణ పరిశోధక పరికరాలను అమర్చారు.

ప్రాణాలు కోల్పోయిన సబ్ ఇన్‌స్పెక్టర్ల కుటుంబాలకు సహాయం

మద్రాస్, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

తిరుపూర్‌లో హిందీవ్యతిరేక ఆందోళన సందర్భంలో విధి నిర్వహణలో దహనం చేయబడిన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ల కుటుంబాల సహాయార్థం, బొంబాయి పోలీసు కమిషనర్ నేడు పోలీసునుండి నిధి నుండి 5 వందల రూపాయలు నిరాశంగా ఇచ్చారు.

భోపాల్‌కు ప్రధాని శ్రీ శాస్త్రి పయనం

ఇండోర్, ఫిబ్రవరి 21 (పిటిఐ)

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడినుండి భోపాల్‌కు పయనమై వెళ్లారు, అక్కడినుండి ఆయన ఢిల్లీ వెళతారు.

ఢిల్లీకి తిరిగిరాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (పి టిఐ)

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇండోర్ నుండి నేటిరాత్రి ఇక్కడికి తిరిగివచ్చారు.

మీరు చూశారా
మీ దుస్తులు ఎలా ఉనాయి
డ్రైక్లీన్ అండ్ లాండరీ శాస్త్రీయ పద్ధతి
మా ఫ్యాక్టరీని సందర్శించవలసినదిగా మీకు
మా ఆహ్వానం
డ్రైక్లీనింగ్, స్టీమ్‌లాండ్రీలో ఆంధ్రప్రదేశ్‌లోకెల్లా పెద్దది, అధునాతనమైనది
ప మంగళవారమైనా
ఉ॥ 10 గంటలనుండి 12 గంటల వరకూ
సా॥ 2 గంటలనుండి 5 గంటల వరకూ
మరే ఇతర సమాచారం కావాలన్నా బంటనగరాలలోని మా 14 షాపులలో దేనివద్దనైనా మేనేజరుతో సంప్రతించండి

నాణ్యమైన
డ్రై-క్లీనింగ్, డయిం

మహా రచయిత పానుగంటి-ఒక పరిశీలన

సుజన రంజకుడుగా పండిత పామర లోకములో ఖ్యాతి గాంచిన పానుగంటి రచనల పోకడలను పరిశీలించ జూపటం సాహసమే అయినప్పటికీ, ఆయన పట్ల నాకు గల ఆదరాభిమానములే నన్నీ పనికి ఉపక్రమింప జేసినవి. ఎందరో మహానుభావులు వివిధ దృక్పథములలో పానుగంటి విషయమై ప్రసంగించారు పత్రికలలో వ్యాసములు వ్రాసారు అయినను ఒకటి రెండు నాకు తోచిన విషయములు పాఠకులముందుంచుటయే నా బోధన తలపెట్టిన ఈ వ్యాసమును మన్నింతురుగాక

పానుగంటి పేరుతో పెనవేసుకుపోయినది 'సాక్షి' 1920 ప్రాంతమున ఆంధ్రపత్రిక లో ప్రతివారం వ్రాసిన వివిధ వ్యాసముల సంపుటిని అరు భాగములుగా ప్రచురించి వావిళ్ళవారు పాఠకులకు సేవ యొనరుచున్నారు.

'సాక్షి' వ్యాసరచనకు, సాక్షి సంఘ స్థాపన భావనకు మూలములుగా ఇంగ్లండ్‌లో 'స్పెక్టేటర్' పేరుతో సాహిత్య దిగ్గంతులు ఎడిసన్, స్టీల్ వడపిన పత్రిక పేర్కొనబడుట కద్దు డికెన్స్, జాన్సన్ వ్యాసములు కూడా ఈ భావనకు దోహద మొనరినవేమో తెలియదు.

"స్పెక్టేటర్" పదమునకు "సాక్షి" అనువాదముగ తోచుటవలన కూడ ఈ ఆపోహకు కారణమై యుండవచ్చును. ఇది కేవలం కాకతీయ సాదృశం. అసలు విషయం, అనగా "సాక్షి" నామౌచిత్యంలో నిగూఢార్థమిది:

పానుగంటి మధ్వాచార్యుని ద్వైత సిద్ధాంతానుసారి. ద్వైత తత్త్వం "సాక్షి"కి ప్రత్యేకతగలదు జ్ఞానేంద్రియములలో "సాక్షి"కూడా ఒకటిగా పరిగణించబడినది. కేవలము ఇంద్రియగోచర విషయములనే గాక. పర్యవేక్షణలో శాస్త్రాన్ని ఇంద్రియాల కతీతంగా చూడగల సామర్థ్యత ఈ "సాక్షి"కిగలదు ధీరి నే కేవలం జ్ఞానం అంటారు. 'సాక్షి' అని తన వ్యాసములకు పేరు పెట్టడములో పానుగంటి నిజోద్దేశమది కేవలజ్ఞానమేమోగాని, 'సాక్షి' వ్యాసము మన్నింతూ ఆయన దృష్టి నిశితముగా మనకు కనిపిస్తుంది

'సాక్షి' వ్యాసరచనకు ప్రధానోద్దేశం: అన్ని రంగములలో జీవితపు విలువలు విస్మరించి, దిగజారిపోయిన ప్రజానీకము పక్షకు కనువిప్పు కలిగించుటే. అందుకే తత్వశాస్త్రం మొదలు. తోలుబొమ్మల వరకు అన్నివిషయాలు ఆయనవిమర్శకు లోబడి ఆయినవి. నత్యములో క్రమత, శకునరవం తలగటానికి కారణం అందులో గార్దభమాత్రం కలియటమే అని మోటుగానూ చెప్పారు. యోగిని పెళ్లి చేసిన రావటానికి కారణం ఆమెతో సంబోధిస్తూ నాకడుపు దేహానికే చెప్పిందని మన్నింతగా చెప్పారు. పైకి యిన్ని మనకు కేవలం హాస్యంగా కనిపించినా వెనుక ఎంతో బాధ అడుగుగూడా వ్యక్తమవుతుంది.

అందుకే పానుగంటి లాఫింగ్ ఫిలాసఫర్ వంటివాడు. లోకం యింత దిగజారి పోతున్నందుకు, ఆశయాలకూ, ఆచరణకూ అఘాతం వర్ధిల్లుతున్నందుకూ నవ్వాడు మనల్ని నవ్వించాడు. ఈ పని చెయ్యటానికి ఆయన పడినశ్రమ అనంతం. పంథంలో అన్ని అంతస్థులు కూలంకషగా పరిశీలించి, వ్యక్తుల మన స్తత్వాలు పన్నిహితంగా చూసి, ఆకళింపు జేసుకొని పిమ్మట వ్రాశాడు. అడ్డగోలుగా వ్రాయలేదు. ఏదోకటి వ్రాయాలని వ్రాయలేదు. సంఘం అయన్ను పురికొల్పగా వ్రాశాడు పాఠకుడు పాఠకులంలో చిత్రాంగి పేపాన్ని వెక్కిరించినా ఆడపాత్ర ధరించిన మగవాడు పాత్రపోషణ చెయ్యలేక పెట్టిన ముఖమును అర్జంటుగా దేహాభాగా నివారణకు పోవలసివచ్చినప్పుడు పానుకూలం లేకుంటే పెట్టిన ముఖముతో పోల్చిన అవన్నీ మనల్ని నవ్విస్తూ చాలా తీవ్రమైనవిషయాల్లోకి లాక్కెళ్ళి, వాస్తవాన్ని అనాచ్ఛాదితంగా చూపి, జీవితాన్ని సక్రమంగా నడిపించుకోమని హెచ్చరించటానికే చేశాడు.

హాస్యం పానుగంటిలో ప్రాయికంగా వున్నది. అడిఅయన వ్యాసాలలో, నాటకాలలో విమర్శలలో సర్వత్రా కనిపిస్తుంది. ప్రయత్నించక వచ్చిన హాస్యంవలె కనిపిస్తుంది. కాని హాస్యరచనకు తగిన వన్నీ వేళాలను కల్పించుకొనటంలో పానుగంటి దిట్ట. పాడి సంఘస్థాపన. సు.వ గారి దొరికిన లేఖ. సారంగధర నాటక ప్రదర్శనము మచ్చుతునకలు. 'పాడి' వ్యాసములలో పానుగంటి జనబాహుళ్య ప్రతిభ, పదగుంభనము, సమాసముల ప్రత్యేకత గోచరిస్తుంది అచలా ఉంచుదాము.

'సాక్షి' వ్యాసములగూర్చి వాదోక చిన్న మనవి. మన గద్యరచనలలో ఈ వ్యాసములు మకుటపూనలు వాటిలో కాలదోషము పట్టినవి కొన్ని లేకపోలేదు. సమకాలీన విషయ విమర్శనలున్నప్పుడు కాలదోషం తప్పదు. కాని 'సాక్షి' వ్యాసములన్నిటిని ఒకే సంపుటిగా వేసి, మూడుసంవత్సరములు బి.ఎ. విద్యార్థులకు ప్రవేశపెట్టడమూ కొంత భాగం తప్పుపట్టదగిన విషయమే. ఉండుసట్టు చేయుట. పానుగంటి పట్ల మనము చూపవలసిన కృతజ్ఞత లలో అదొకటి.

నాటకములు

అకస్మాత్తుగా పానుగంటి "పేరాలాయుడు", "రంగాశాస్త్రి" అంటే నేడు మన బాలికి విద్యార్థులకైనా మోలపక నుండెనది. [illegible] మరుగున పడ్డాయి. [illegible] చదువుకొని [illegible]

రంజకుడుగా పండిత పామర లోకములో ఖ్యాతి గాంచిన పానుగంటి రచనల పోకడలను పరిశీలించ జూపటం సాహసమే అయినప్పటికీ, ఆయన పట్ల నాకు గల ఆదరాభిమానములే నన్నీ పనికి ఉపక్రమింప జేసినవి. ఎందరో మహానుభావులు వివిధ దృక్పథములలో పానుగంటి విషయమై ప్రసంగించారు పత్రికలలో వ్యాసములు వ్రాసారు అయినను ఒకటి రెండు నాకు తోచిన విషయములు పాఠకులముందుంచుటయే నా బోధన తలపెట్టిన ఈ వ్యాసమును మన్నింతురుగాక

పానుగంటి పేరుతో పెనవేసుకుపోయినది 'సాక్షి' 1920 ప్రాంతమున ఆంధ్రపత్రిక లో ప్రతివారం వ్రాసిన వివిధ వ్యాసముల సంపుటిని అరు భాగములుగా ప్రచురించి వావిళ్ళవారు పాఠకులకు సేవ యొనరుచున్నారు.

'సాక్షి' వ్యాసరచనకు, సాక్షి సంఘ స్థాపన భావనకు మూలములుగా ఇంగ్లండ్‌లో 'స్పెక్టేటర్' పేరుతో సాహిత్య దిగ్గంతులు ఎడిసన్, స్టీల్ వడపిన పత్రిక పేర్కొనబడుట కద్దు డికెన్స్, జాన్సన్ వ్యాసములు కూడా ఈ భావనకు దోహద మొనరినవేమో తెలియదు.

"స్పెక్టేటర్" పదమునకు "సాక్షి" అనువాదముగ తోచుటవలన కూడ ఈ ఆపోహకు కారణమై యుండవచ్చును. ఇది కేవలం కాకతీయ సాదృశం. అసలు విషయం, అనగా "సాక్షి" నామౌచిత్యంలో నిగూఢార్థమిది:

పానుగంటి మధ్వాచార్యుని ద్వైత సిద్ధాంతానుసారి. ద్వైత తత్త్వం "సాక్షి"కి ప్రత్యేకతగలదు జ్ఞానేంద్రియములలో "సాక్షి"కూడా ఒకటిగా పరిగణించబడినది. కేవలము ఇంద్రియగోచర విషయములనే గాక. పర్యవేక్షణలో శాస్త్రాన్ని ఇంద్రియాల కతీతంగా చూడగల సామర్థ్యత ఈ "సాక్షి"కిగలదు ధీరి నే కేవలం జ్ఞానం అంటారు. 'సాక్షి' అని తన వ్యాసములకు పేరు పెట్టడములో పానుగంటి నిజోద్దేశమది కేవలజ్ఞానమేమోగాని, 'సాక్షి' వ్యాసము మన్నింతూ ఆయన దృష్టి నిశితముగా మనకు కనిపిస్తుంది

'సాక్షి' వ్యాసరచనకు ప్రధానోద్దేశం: అన్ని రంగములలో జీవితపు విలువలు విస్మరించి, దిగజారిపోయిన ప్రజానీకము పక్షకు కనువిప్పు కలిగించుటే. అందుకే తత్వశాస్త్రం మొదలు. తోలుబొమ్మల వరకు అన్నివిషయాలు ఆయనవిమర్శకు లోబడి ఆయినవి. నత్యములో క్రమత, శకునరవం తలగటానికి కారణం అందులో గార్దభమాత్రం కలియటమే అని మోటుగానూ చెప్పారు. యోగిని పెళ్లి చేసిన రావటానికి కారణం ఆమెతో సంబోధిస్తూ నాకడుపు దేహానికే చెప్పిందని మన్నింతగా చెప్పారు. పైకి యిన్ని మనకు కేవలం హాస్యంగా కనిపించినా వెనుక ఎంతో బాధ అడుగుగూడా వ్యక్తమవుతుంది.

అందుకే పానుగంటి లాఫింగ్ ఫిలాసఫర్ వంటివాడు. లోకం యింత దిగజారి పోతున్నందుకు, ఆశయాలకూ, ఆచరణకూ అఘాతం వర్ధిల్లుతున్నందుకూ నవ్వాడు మనల్ని నవ్వించాడు. ఈ పని చెయ్యటానికి ఆయన పడినశ్రమ అనంతం. పంథంలో అన్ని అంతస్థులు కూలంకషగా పరిశీలించి, వ్యక్తుల మన స్తత్వాలు పన్నిహితంగా చూసి, ఆకళింపు జేసుకొని పిమ్మట వ్రాశాడు. అడ్డగోలుగా వ్రాయలేదు. ఏదోకటి వ్రాయాలని వ్రాయలేదు. సంఘం అయన్ను పురికొల్పగా వ్రాశాడు పాఠకుడు పారంగధర నాటకంలో చిత్రాంగి పేపాన్ని వెక్కిరించినా ఆడపాత్ర ధరించిన మగవాడు పాత్రపోషణ చెయ్యలేక పెట్టిన ముఖమును అర్జంటుగా దేహాభాగా నివారణకు పోవలసివచ్చినప్పుడు పానుకూలం లేకుంటే పెట్టిన ముఖముతో పోల్చిన అవన్నీ మనల్ని నవ్విస్తూ చాలా తీవ్రమైనవిషయాల్లోకి లాక్కెళ్ళి, వాస్తవాన్ని అనాచ్ఛాదితంగా చూపి, జీవితాన్ని సక్రమంగా నడిపించుకోమని హెచ్చరించటానికే చేశాడు.

హాస్యం పానుగంటిలో ప్రాయికంగా వున్నది. అడిఅయన వ్యాసాలలో, నాటకాలలో విమర్శలలో సర్వత్రా కనిపిస్తుంది. ప్రయత్నించక వచ్చిన హాస్యంవలె కనిపిస్తుంది. కాని హాస్యరచనకు తగిన వన్నీ వేళాలను కల్పించుకొనటంలో పానుగంటి దిట్ట. పాడి సంఘస్థాపన. సు.వ గారి దొరికిన లేఖ. సారంగధర నాటక ప్రదర్శనము మచ్చుతునకలు. 'పాడి' వ్యాసములలో పానుగంటి జనబాహుళ్య ప్రతిభ, పదగుంభనము, సమాసముల ప్రత్యేకత గోచరిస్తుంది అచలా ఉంచుదాము.

'సాక్షి' వ్యాసములగూర్చి వాదోక చిన్న మనవి. మన గద్యరచనలలో ఈ వ్యాసములు మకుటపూనలు వాటిలో కాలదోషము పట్టినవి కొన్ని లేకపోలేదు. సమకాలీన విషయ విమర్శనలున్నప్పుడు కాలదోషం తప్పదు. కాని 'సాక్షి' వ్యాసములన్నిటిని ఒకే సంపుటిగా వేసి, మూడుసంవత్సరములు బి.ఎ. విద్యార్థులకు ప్రవేశపెట్టడమూ కొంత భాగం తప్పుపట్టదగిన విషయమే. ఉండుసట్టు చేయుట. పానుగంటి పట్ల మనము చూపవలసిన కృతజ్ఞతలలో అదొకటి.

నాటకములు

అకస్మాత్తుగా పానుగంటి "పేరాలాయుడు", "రంగాశాస్త్రి" అంటే నేడు మన బాలికి విద్యార్థులకైనా మోలపక నుండెనది. [illegible] మరుగున పడ్డాయి. [illegible] చదువుకొని [illegible]

ఎన్. శూలపాణి

నాటకములలో తేటగీతి ఆటవెలది తప్ప వృత్తములు లొత్తిగా వనికి రావన్నాడు. ఆ పద్యములతో సంగీతం పెనవేసు కున్నది. కనుక రాగం తీయకుండా పద్యం పాడలేదు. ఇతితంగా ఔచిత్యంచెడుతుంది. అసలు పద్యములే అక్కరలేదంటే కవులు భరించలేరుగనుక పద్యమునకు దగ్గరలో వుండే పద్యములు ఆటవెలది. తేటగీత వ్యామకోమన్నాడు. ఎలా? అంటారేమోనని తానువ్రాశాడు అయితే పానుగంటి నాటకాలలో హాస్యం మినహాయించి చాలా భాగం చదువుకోటానికే తప్ప ప్రదర్శన యోగ్యం కావు. దీనికికారణం పద్యరచనాలోపం కాదనే వా అభిప్రాయం. పానుగంటి తన సిద్ధాంతానికి ఊతగా అనేక ప్రసిద్ధ కవుల రచనలు ప్రాచ్య, పాశ్చాత్య దేశాల సిద్ధాంతాలు ప్రస్తావించారు మనం ఆయనతో ఏకీభవించినా లేకున్నా ఒక వాదంగా అవి చదువుకోవచ్చు. నాటకాలలో ఔచితిభంగం గురించి ఆయన విమర్శకు మచ్చుతునక పారంగధర నాటక ప్రదర్శనా వ్యాసమే!

విమర్శ

ఇంత వరకు అందరెరిగిన విషయములే కాని విమర్శకుడుగా-అందునా సాహిత్యములో-పానుగంటి ప్రభావ్యుత్పన్నత చవి చూడవలెనన్నా డాక్టర్ బురాణా శేషగిరిరావు వంతులు గారి "విమర్శా దర్శ"అన్న 30 పేజీల కర పత్రంపై. పానుగంటి వ్రాసిన 300 పేజీల "విమర్శా దర్శ విమర్శాదర్శము" చదివి తీరాలి ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి పానుగంటి గట్టి గ్రాంథిక వాది బురాణావారు వాడుకభాషా పాక్షికుడు ఈ గ్రంథమంతయు గ్రాంథిక వాడుకభాషలపై సాగినది. దానితో పాటు వ్యాకరణం. ఔచితిలోపం. ఆయా భాషా సిద్ధాంతాలు ప్రస్తావనకు వచ్చినవి పానుగంటి వాదమును మనం అంగీకరిస్తున్నామా, లేదా అనే రాగద్వేషాలు త్యాజ్యాలుకంగా తొలగించుకొని ఆగ్రంథంలో విమర్శనా ధోరణి శక్తి బహుముఖ ప్రతిభ పరిశీలింప మనలను ఆశ్చర్య చకితులను చేయకమానదు పానుగంటితో విమర్శకు దిగి నెగ్గటం అసాధ్యమనిపిస్తుంది. అందుచేతనే నా దృష్టిలో పానుగంటి రచనలన్నీ ఒక యెత్తు విమర్శాదర్శి విమర్శాదర్శము ఒక్కటే ఒక ఎత్తుదురదృష్టవశాత్తు అగ్రంథం లభించుటలేదు. దానిని పునర్ముద్రించుట, పానుగంటికి ఎనలేని సేవ చేసినట్లే పానుగంటి రచనలన్నీ ప్రచురింప బూనిన జయంతిఉత్సవ సంఘంవారికి ధన్యవాదములు ఒక చిన్న విజ్ఞప్తి. బురాణావారి 'విమర్శాదర్శ' 'పానుగంటివా' 'విమర్శాదర్శ విమర్శాదర్శము' తిరిగి బురాణావారి సమాధానము కలిపి ప్రచురించి సాహితీ లోకానికి మేలు చేకూర్చాలి విమర్శ విషయమై పానుగంటి తన అభిప్రాయమును ఒక్క వాక్యములో చెప్పారు.

"వ్రాత బలిగోరును"

"అడ్డదిడ్డముగా వ్రాయుచున్న మన తరమువారికి ఎంత గొప్ప హెచ్చరిక యిది యిష్టమొచ్చినట్లు వ్రాసి,కవులుగా చలామణి అవుదామనుకునేవారిని పానుగంటి వారి రచనల ద్వారానే పాతేశాడు. వ్రాత బలిగోరుతుందని నిరూపణ చేశాడు. మన కవులు ఈ హెచ్చరికను పాటించటం అవశ్యకర్తవ్యంగా నేడు కనిపిస్తున్నది.

ఖమ్మం జిల్లాలో రాగి గనులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

ఖమ్మం జిల్లాలో రాగిఖనిజం లభించే 1500 మీటర్ల ప్రాంతాన్ని కనుకొన్నారని, ఇదేకాక మరో నాలుగు రాగి ఖనిజం లభించే ప్రాంతాలను కూడా కనుగొన్నారని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి రాజ్యసభలో చెప్పారు.

గని పొరలు ఎంతవరకు ఉన్నాయో వాటి నాణ్యత ఎంతో తెలుసుకోవడానికి ఇంకా డ్రిల్లింగ్ కార్యక్రమాన్ని లేబొరేటరీ ప్రయోగాలను జరపవలసి ఉన్నదని శ్రీ పి. కె. కుమారన్ పేరు మీద ఉన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఖమ్మంజిల్లాలోని మల్లారంలో డ్రిల్లింగ్ కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయడానికి అదనపు సిబ్బందిని నియమించడం జరిగిందని కూడా మంత్రి చెప్పారు.

ఇంగ్లీష్ కొనసాగాలని అస్సామ్ పట్టుదల

షిల్లాంగ్, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ.)

అధికార భాషా చట్టాన్ని సవరించాలనీ ఢిల్లీలో జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశంలో అస్సామ్ ప్రభుత్వం పట్టుబడుతుంది.

హిందీయేతర రాష్ట్రాల ప్రజలు కోరేటంత వరకు ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు ఇదివరకటిలాగే ఇంగ్లీషులో జరగాలని అస్సామ్ పట్టుపట్టగలదని అస్సామ్ ఆర్థిక మంత్రి శ్రీ ఫకరుద్దీన్ విలేకరులకు చెప్పారు.

అస్సామ్ ప్రభుత్వం ఇంగ్లీషులోనే, కేంద్రంలోను, ఇతర రాష్ట్రాలతోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగలదని కూడా అయన చెప్పారు.

ఆహార పరిస్థితిపై ఉన్నత స్థాయిలో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (యు.ఎన్.ఐ)

దేశంలో ఆహార పరిస్థితిపై పటిలాల ఆర్కాడ జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో చర్చలు జరిగింది.

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నివాసంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాలు, ప్రధాని సలహాదారు శ్రీ కె. కె. షా, ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] పాల్గొన్నారు. [illegible] ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాలు, ప్రధాని సలహాదారు శ్రీ కె. కె. షా, ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] పాల్గొన్నారు. [illegible] జరిగిన సమావేశంలో అమోదించింది.

శ్రీ కోగంటి షష్టిపూర్త్యుత్సవం

గుడివాడ, ఫిబ్రవరి 19

స్థానిక కవి మిత్ర మండలి ఆధ్వర్యాన శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుకు షష్టి పూర్త్యుత్సవ సన్మానము జరిగింది. స్టేటు బ్యాంకు ఏజంటు శ్రీ వేముల సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. శ్రీ జే వి రాఘవరావు దైవ ప్రార్థన చేశారు. శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, శరణు రామస్వామి చౌదరి జాస్తి వెంకట నరసయ్య బండారు తమ్మయ్య, కొత్త భావయ్య చౌదరి దీపాల పిచ్చయ్యశాస్త్రి, పనగు తమ్మిరాజు శ్రీరాం విరబ్రహ్మ కవి, తేలుమళ్ళ రామచంద్రరావు కొడాలి ఆంజనేయులు, అయ్యంకి వెంకటరమణయ్య. ఆవుల గోపాలకృష్ణమూర్తి ఇంకా చాలా మంది సందేశాలందజేశారు. సందేశములను చదివి సన్మాన పత్రమును: చందన తాంబూలాలు పుష్పములను, సూతన వస్త్రాలను శ్రీ కోడూరి శ్రీరాములు, కవిగారికి ఇచ్చారు. శ్రీయుతులు ఓరుగంటి సుబ్బారావు ఖద్దరు శాలువను జె. వి రాఘవరావు కలాలు ఇచ్చారు.

డాక్టర్ మల్లి బాబు తాము గంచిన శంకర శతకం ఇచ్చారు. శ్రీయుతులు విన్నకోట మాధవరావు, సుందర శివరామయ్య. గొట్టిపాటి వెంకట సుబ్బయ్య. సూరపనేని శోభనరావు కోడె వెంకటేశ్వరరావు, టి. వి. నరసింహారావు, బుద్ధా సత్యనారాయణ ప్రశ్నలు శ్రీరావు సాహిత్యసేవను చాటి నిరాడంబర జీవిత విశేషాలను గురించి ప్రశంసిస్తూ వీరికిని వీరి ధర్మపత్నికిని దీర్ఘాయురారోగ్య యైశ్వర్యాలను భగవంతుడు ప్రసాదించి, ఇంకనూ సాహితీసేవ చేయించుగాక! అని ప్రార్థించారు. కవిగారు ఉచిత రీతిని సమాధాన మిచ్చారు. వాఙ్మయ సంఘ కార్యదర్శి శ్రీ కోడూరి శ్రీరాములు వందన సమర్పణ చేశారు. కుమారినంకబారు అన్నపూర్ణ కుమారి ఝాన్సీరాణి జన. గణ. మన గీతముతో సభ ముగిసింది.

విశాఖ ఇక ఎప్పుడూ నిరాహారదీక్ష పూనరని రాష్ట్రపతి ఆశాభావం

జూనాగఢ్, ఫిబ్రవరి 20 పి.టి.ఐ.

"నిరుద్యోగ ఎప్పుడూ నిరాహారదీక్షలు పూనరని ఆశిస్తున్నాను" అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు అభిప్రాయపడినారు. సందర్శన ఒక సందేశంలో [illegible] ముఖ్యమంత్రి శ్రీ వి. వి. గిరి నేడక్కడ జరిగిన [illegible] పాల్గొన్నారు. [illegible] తరువాత [illegible] ఆచార్య వినోబా భావే [illegible] పోతారైనారు.

గోటితో చిత్రాలు వేయడంలో సంపత్‌కుమార్ ప్రతిభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19

సంపత్‌కుమార్ అనే 42 సంవత్సరాల యువకుడు తన బొటనవేళ్లు మధ్యవేళ్ళ గోళ్ళను ఉపయోగించి ఎలాంటి కాగితంపైనైనా చక్కని చిత్రాలనుగీసే నైపుణ్యాన్ని పాదించారు. ఈచిత్రకారుడు చేతివేళ్ళి గోరులతో స్కెచ్‌లను గీయగలరు. కాలివేళ్ళ సహాయంతో చిత్రాలను రూపొందించగలరు. శ్రీ సంపత్‌కుమార్ స్వస్థలం రాజమండ్రి ఇప్పుడు అయన మద్రాసులో స్థిరపడ్డారు. శ్రీ కుమార్ చిత్రకళలో నైపుణ్యం సంపాదించడమేకాక ఉపన్యాసాలు, భగవద్గీతలపై ఆంగ్లంలో అనర్గళంగా ఉపన్యసించగల వక్తగా పేరు ప్రతిష్టలు గడించారు.

శ్రీ కుమార్ వేదాంతం కళారహస్యాలపై ఉపన్యాసాలు ప్రదర్శనలు జరుపుతూ యిప్పుడు దేశ పర్యటన చేస్తున్నారు. ఆయన తండ్రి శ్రీ భావనాచారి కళాకారుడే కాక ఇక్కడ మహబూబ్ కాలేజిలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు, ఆయన తల్లి శ్రీమతి లక్ష్మమ్మసంగీతవిద్యార్థులకు వీణ నేర్పుతున్నారు. శ్రీ సంపత్‌కుమార్ కూడ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించారు.

శ్రీ కుమార్ వద్ద శిక్షణపొందిన విద్యార్థులు సిగరెట్టు పెట్టెల ముక్కలపై చేతివేళ్ళ గోళ్ళతో అందమైన బొమ్మలు వేసే శక్తిని సంపాదించారు వీరివద్ద ఇప్పటికి 500 మందికిపైగా చిత్రలేఖనంలో శిక్షణ పొందారు. శ్రీ సంపత్‌కుమార్ కళా ప్రతిభకు సంబంధించిన వార్తా చిత్రాలను ఫిలిమ్స్ డివిజన్ నిర్మించింది (శ్రీ కుమార్ చేతి వ్రేళ్ళతో ఎలిజబెత్‌రాణి బొమ్మను చిత్రించారు. ఇది ఇప్పుడు మద్రాస్‌లోని సిటిటిక్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో వున్నది. శ్రీ కుమార్ గోటితో గీసిన లెనిన్ బొమ్మను బొంబాయిలోని భారత సోవియట్ మైత్రి సంఘం ఇటీవల సేకరించింది శ్రీ సంపత్ కుమార్ త్వరలో నగరానికి వస్తున్నట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్-ఢిల్లీ మధ్య స్లీపింగ్ కోచ్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 పి.టి.ఐ.)

ఢిల్లీ-హైదరాబాద్ మధ్యఇకమీదట మూడవ తరగతి ప్రయాణీకులకు పడుకునే సౌకర్యం లభిస్తుంది' ఫిబ్రవరి28వ తేదీనఢిల్లీ నుండిబయలేరేఢిల్లీ-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లో వేరుగా హైదరాబాదుకు వచ్చే పెట్టెనొకదానిని ప్రవేశపెడతారు. హైదరాబాదునుండి ఇటువంటి సౌకర్యం కల తొలి పెట్టెఫిబ్రవరి 29 నాడు బయల్దేరుతుంది.

మునిసిపాలిటీ జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకోరాదు

ప్రహరీగోడ నిర్మాణం కేసులో అడిషినల్ జడ్జి తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 21

సికింద్రాబాద్ కలాసిగూడా నివాసి అయుర్వేద వైద్యుడు శ్రీ మజ్జా రావు దాఖలు చేసిన ఒక కేసులో సికింద్రాబాదు నగరసివిల్ కోర్టు మూడవ అదనపు జడ్జి శ్రీ వి. వెంకయ్య ఇంజక్షన్ ఉత్తర్వు జారీచేశారు.

పొరుగింటి యజమాని శ్రీమతి కమలమ్మ తన ఇంటికి ఉత్తరంవైపు అక్రమంగా గోడను నిర్మించడంవల్ల తన ఇంటిలోకి గాలి, వెలుగు ప్రసారం తగ్గిపోయిందని వాది ఫిర్యాదు చేశాడు.

ఈ కేసులో రెండవ ప్రతివాదిగల నగర మున్సిపల్ కార్పొరేషన్ ఈ గోడను కూలగొట్టాలని మొదట ఉత్తర్వు జారీచేసింది. కాని తరువాతి కాలంలో వందల రూపాయలు జరిమానా విధించి ఆ జరిమానా చెల్లించగా ఈ అక్రమ నిర్మాణాన్ని అలాగే ఉంచడానికి అనుమతించింది. కార్పొరేషన్ తీర్మాణాన్ని మాఫీ చేయటాన్నీ, గోడను కూలగొట్టాలనే ప్రథమ ఉత్తర్వును అమలుచేయకపోవటాన్నీ వాది సవాలు చేశారు.

పొరుగింటి యజమానిగా వాది తన ఇంటికి అవసరమైన గాలి, వెలుగుకు పోరాటం ఉచితమేనని, తన ఉత్తర్వులను అమలు చేయకుండా ఉండటానికి కార్పొరేషన్‌కు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

ప్రతివాదులకు వ్యతిరేకంగా మాండేటరీ ఇంజక్షన్ జారీచేస్తూ ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూలగొట్టాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. వాది గృహంలోకి గాలి వెలుగుల ప్రసారం అటంకపరచే ఇతర అక్రమ నిర్మాణాలకు పూనుకోకుండా నివారిస్తూ పర్మనెంట్ ఇంజక్షన్ కూడా జారీ చేశారు.

మున్సిపాలిటీపరం చెల్లించవలసిన [illegible] కోర్టుకు లాగటమేగాక.

న్యాయస్థానాలకు [illegible] న్యాయమూర్తి, పి. నీరూపాని [illegible] కార్పొరేషన్ తరఫున [illegible] న్యాయవాది శ్రీ [illegible] పోతారైనారు.

జరిస్డిక్షన్ నూతన మంత్రి వర్గం

భువనేశ్వర్, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

శ్రీ బిజూ పట్నాయక్ నాయకత్వంలోని నూతన మంత్రి వర్గంలో ఎనమండుగురు క్యాబినెట్ మంత్రులు 7మందిడిప్యూటీ మంత్రులు ఉన్నారు.

వారి పేర్లు

1.శ్రీ సదాశివత్రిపాఠీ;ముఖ్యమంత్రి 2.నీలమణిరౌత్‌రాయ్ ఉపముఖ్యమంత్రి 3 శ్రీసత్యప్రియమహంతి.4. డాక్టర్ పి.వి జగన్నాథరావు. 5. శ్రీ బృందాబన్ నాయక్, 6శ్రీ టి. సంగన్న. 7. శ్రీ బనమాలి బాబు. 8 శ్రీరామప్రసాద్ మిశ్రా

డిప్యూటీ మంత్రులు

శ్రీ బిష్ణుదాస్ మల్లిక్, శ్రీమతి సరస్వతి పధాన్, శ్రీ సంతోష్‌కుమార్ సాహూ శ్రీ చంద్రమోహన్ సింగ్ శ్రీచిత్తరంజన్ నాయక్ శ్రీ అనుప్ సింగ్ రేడ్ శ్రీమదన్ మోహన్,

ప్రణాళికా స్వరూపం మారాలని కోరుతూ దేశవ్యాప్త ఆందోళన

ఏప్రిల్ 13 నుండి ప్రారంభం

కాగలదని జనసంఘ నాయకుని ప్రకటన

రాజ్‌కోట్, ఫిబ్రవరి 21 (పి టి.ఐ)

భారతీయ జనసంఘం దేశప్రణాళిక స్వరూపాన్ని మార్చివేయాలని కోరుతూ ఏప్రిల్ 13నుండి దేశవ్యాప్తంగా ఆందోళన ప్రారంభించ వలసిన్నట్టు పార్టీ అధ్యక్షుడు జింగ్ నెట్టర్ శ్రీ సుందర్ సింగ్ భండారీ ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

వివిధ రంగాలలో ఈనాడు దేశ మెదుర్కొంటున్న అనేక ఇబ్బందులకు కారణం ప్రస్తుత ప్రణాళికే అని జనసంఘ కార్యకర్తలు చార్టులు, కరపత్రాల ద్వారా ప్రజలకు విశదపరచగలరని ఆయన వివరించారు.

అంచెలవారీ కార్యక్రమాలవల్ల దేశ మెదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోవని ఈ విషయాన్ని దృష్టిలోపెట్టుకొని రూపొందించని కారణంగానే తాము నాలుగవ ప్రణాళికను వ్యతిరేకిస్తున్నామని జనసంఘ నాయకుడు శ్రీ భండారీ ప్రకటించారు.

ప్రధాన్యాలు పెట్టుబడి ప్రాతిపదిక నిర్ణయం సముచిత పద్ధతిని జరగాలని. పరిశ్రమలకు అధిక ప్రధాన్యం పెట్టుబడి ప్రాధాన్యం దృష్టితో కాకుండా కార్మిక ప్రాధాన్యం దృష్ట్యా ఇవ్వాలని ప్రణాళికా కాలానికి కాకుండా అత్యవసరాధనకు ప్రాధాన్యం ఉండాలని శ్రీ భండారీ సూచించారు.

నిజాం కాలేజిలో ఆర్ట్స్ ఎగ్జిబిషన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఫ్రాన్స్‌లోని భారత రాయబారి నవాబ్ అలీయావర్ జంగ్ నిజాంకాలేజి ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంలో కాలేజి బాటనీ హాల్‌లో ఏర్పాటైన కళలు చేతి పనికరాల ఎగ్జిబిషన్‌కు నిన్న ప్రారంభోత్సవం చేసారు. "నేటి నిజాం కాలేజి" అన్న అంశంపై జరిగిన గోష్ఠికి నవాబ్ అలీయావర్ జంగ్ అధ్యక్షత వహించారు. గోష్ఠిలో పాల్గొన్న ప్రముఖులలో శ్రీయుతులు ఇక్బా

కేంద్ర ఉద్యోగాలలో వివిధ రాష్ట్రాలమధ్య వ్యత్యాసాలు పోవాలి

మంత్రి శ్రీ ఎ. సి. ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (పి టి.ఐ)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంటు విషయంలో వివిధ రాష్ట్రాలమధ్య ప్రస్తుతం ఉన్న అసమానతలను ఏవిధంగానైనా తొలగించాలని రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి గురువారం ఇక్కడ రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ చెప్పారు. ఇతర రాష్ట్రాలకంటె మద్రాసు, ఢిల్లీ, రాష్ట్రాలకు చెందినవారు సెంట్రల్ సర్వీసులలో ఎక్కువమంది ఉన్నారని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

హింది వ్యతిరేకంగా దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతపు ఆందోళన రాజ్యాంగాలపరిస్థితి ఉత్పన్నమైనదనీ, ఈపరిస్థితికి హిందీ వాదులు కూడా కొంతవరకు బాధ్యులేనని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలలో హిందీని నిర్బంధంగా బోధిస్తున్నారనీ, కాని మద్రాసు రాష్ట్రంలో అట్టి ఏర్పాటు చేయలేదని చెబుతూ, భాషాసమస్యపై అన్ని పక్షాల వారికి అంగీకారయోగ్యమైన నిర్ణయం గైకొనవలసిన తరుణం ఆసన్నమైనదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో తెలుగు అధికార భాషాపథం అభివృద్ధిచేయడం తధ్యమనీ బయటి ప్రాంతాలలో ఉత్తర ప్రత్యుత్తరాలకు హిందీ, ఇంగ్లీషు భాషలను కొంతకాలం ఉపయోగించవచ్చునని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గమనం మందకొడిగా సాగుతున్నదని పేర్కొంటూ, పైపేటు పెట్టుబడిదారులు ఉత్సాహంప్రదర్శించకపోవడం దీనికి ఒక కారణమని మంత్రి అన్నారు.

మైనర్ రేవుల వ్యవహారాలశాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ సుబ్బారెడ్డి బందరురేవును సందర్శించి రేవు అధికారులతో చర్చలు జరిపారు.

కుటుంబ నియంత్రణకు కార్యక్రమ పరిశీలన నిపుణుల బృందం

లండన్, ఫిబ్రవరి 21 (రాయిటర్)

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పురోభివృద్ధి ప్రయోజకత్వాలను గూర్చి పరిశీలించడానికి భారతప్రభుత్వ కోర్కెపై ఐక్యరాజ్యసమితి ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది.

ఈ బృందం తమ పరిశీలనను న్యూఢిల్లీలో వెంటనే ప్రారంభిస్తుంది.

వర్ కాల్ విల్ డె వె రెల్.యీ బృందానికి నాయకత్వం వహిస్తారు

భాషా సమస్యపై ఆందోళన తగదు

మద్రాసు విద్యార్థులకు అన్నాదొరై విజ్ఞప్తి

మద్రాస్ ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

పరిష్కారమై అవకాశమున్నత వ్యవహారంగామారిన భాషాసమస్యవిషయంలో ఆందోళన లేక ప్రత్యక్ష చర్యలు కొనసాగించాలన్న ఆలోచనలు పెట్టుకొనవద్దని ద్రవిడమున్నేట్రకజగం నాయకుడు శ్రీసి. ఎన్ అన్నాదొరై మద్రాసు రాష్ట్ర విద్యార్థులకు విన్న విజ్ఞప్తి చేశారు.

ఆయన ఈసందర్భంలో చేసిన ప్రకటనలో భాషా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్న పెద్దలకు తోడ్పడవలసిందని విద్యార్థులను ఉద్బోధించారు.

విద్యార్థులు జరిపిన ఆందోళనలో డి.ఎం.కె ప్రమేయం ఏమీ లేదని దీనికి కాంగ్రెస్‌దే బాధ్యత అని అన్నారాయన దివ్యజ్యోతి దినోత్సవం సందర్భంలో జనవరి 23న అమలు జరపడానికిడి.ఎం.కె ఒక్క కార్యక్రమాన్నిమాత్రంరూపొందించిందనిదాని ప్రచారంపార్టీ(సభ్యులు) విచారణదాన్ని జరపడం తప్పమరొకటి చేయలేదని తర్వాత వచ్చిన పరిణామాలకు పార్టీ కిఎట్టిసంబంధంలేదని శ్రీఅన్నాదొరై వెల్లడిస్తూహింసాయుతంగాకొనసాగిన ఆందోళనను ఖండించారు.

విద్యాసంస్థల మూసివేత మరో వారం పొడిగింపు

రాష్ట్రంలోని అన్నికాలేజీలకు తదితర విద్యా సంస్థలను వచ్చే ఎల 8వ తేదీవరకు మరోవారం రోజుల పాటు మూసి వుంచటానికి నిశ్చయించినట్టు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీయం భక్తవత్సలం ఇటీవల ఒక ప్రకటనచేసారు

నగరంలోనిలాకాలేజీనిరవధికంగా మూసి వేసారు.

వచ్చేనెల రెండవ వారంలో జరుగవలసిన యూనివర్సిటీ పరీక్షలు ఏప్రిల్ నెలమధ్యప్రాంతానికిఇవివరకేవాయిదా పడ్డాయి. మార్చి 16వతేదీనప్రారంభం కావలసిన స్కూలు ఫైనల్ పరీక్షలు జరిగే కొత్త తేదీలను ఒకటిరెండురోజులలో ప్రకటిస్తారు

పోలీసు శాఖపైఉన్న కక్షను తీర్చుకొనడానికై సంఘ విద్రోహశక్తులు హింసాత్మకతేక ఆందోళనను వినియోగించుకొన్నట్టు తమవద్ద సాక్ష్యాలు వున్నట్టు ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం నిన్న ఇక్కడ విలేకరులకు తెలియ చేసారు.

దేశ సమైక్య రక్షణే అధికారభాష లక్ష్యం కావాలని ఉద్ఘాటన

హిస్సార్, ఫిబ్రవరి 21 యు ఎన్ ఐ

భాష అన్నది దేశాన్ని సంఘటితపరిచేదిగానే ఉండాలిగాని, విభజనకు దారితీసేదిగా ఉండరాదని ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ అన్నారు.

ఇక్కడ అఖిల భారత పశుప్రదర్శన సందర్భంలో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు.

భాషలు వేరైనప్పటికీ, ఆచారాలు, అలవాట్లు వేరైనప్పటికీ దేశంలో సమైక్యత అన్నది ఉన్నదని ఆయన అన్నారు.

వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీమాన్ వాజీఖాన్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసారు.

వ్యాన్ పడిపోయిన దుర్ఘటనలో 11 మంది మృతి

హరిద్వార్, ఫిబ్రవరి 21 (పి టి. ఐ)

హరిద్వార్ కుంభమేళాకు వెళుతున్న ఒక వ్యాన్ విన్నబాలి దూర్కి సమీపంలో ఒక లోయలో పడిపోయిన ఘటనలో 11 మంది మరణించారు.

గవర్నర్ శ్రీ తానుపిళ్ళై గత 19వ తేదీన నిజాంకళాశాల ప్లాటినం జూబిలీ ఉత్సవాల సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి ఐన డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుకు "కాలేజీ కల్చర్స్" బహూకరించినదృశ్యం.

యావదాస్తిని దేశానికి ఇవ్వడానికి కైరాన్ పుత్రుల సంసిద్ధత

అమృత్‌సర్, ఫిబ్రవరి 21 (పిటిఐ)

తమ తండ్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ పరిపాలనా కాలంలో తాము అర్జించిన ఆస్తినంతటినీ పార్టీ కార్యక్రమాలు దేశహిత కార్యక్రమాలకు వినియోగించటానికి దానంగా ఇవ్వగలమని తెలుపుతూ పంజాబ్ మాజీముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ కొడుకులు ఇద్దరూ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రికి లేఖ వ్రాశారని విదేశ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు కైరాన్ గ్రామంలో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెల్లడించారు:

ప్రధానిశాస్త్రి ఈ ఉత్తరాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్‌కు పంపుతూ ఈ విషయంలో న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయాన్ని తీసుకోవాలని ప్రధానిశాస్త్రి రామ్‌కిషన్‌కు సలహాయిచ్చారని సర్దార్ స్వరణ్ సింగ్ చెల్లడించారు.

కైరాన్ కుమారులు శ్రీ సురిందర్ సింగ్, గురిందర్‌సింగ్ తమ లేఖలో బ్యాంక్ అకౌంట్లతోసహా తమకు గలస్థిర చరాస్తుల వివరాలన్నిటిని తెలియజేశారని స్వరణ్ సింగ్ చెప్పారు.

ప్రతాప్‌సింగ్ కైరాన్ స్వగ్రామమైన కైరాన్‌లో నేడు ఏర్పాటయిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ పలువురు ప్రముఖనాయకులు ప్రతాప్ సింగ్ కైరాన్‌కు జోహార్లర్పించారు.

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఆధునిక పంజాబ్ నిర్మాత అని వక్తలు అభివర్ణించారు. చైనా దురాక్రమణ ప్రజలలో ధైర్య విశ్వాసాలు వదలకుండా కాపాడిన నాయకుడని పంజాబ్ రాష్ట్రానికే గాక దేశానికంతట సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ అవసమైనసేవ చేశానని వక్తలు ప్రస్తుతించారు.

కేంద్రసమాచారమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్, కేంద్ర పునరావాస శాఖ మంత్రి మహావీర్ త్యాగి, మాజీ కేంద్ర మంత్రులు మొరార్జీదేశాయి, జగజీవన్ రాం, పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ రామ్‌కిషన్ ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు.

ఆర్థికాభివృద్ధి అవసరాల గుర్తింపునకు జనాభాలెక్కల సమగ్రపరిశీలన తోడ్పాటు

సెన్సస్ కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రాంతాలకు సంబంధించిన జనాభాలెక్కల సమగ్ర స్వరూపం పరిశీలన, ప్రణాళికా నిర్మాతలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి అవసరాలను ఇతోధికంగా గుర్తించడానికి తోడ్పడగలదని ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల సూపరింటెండెంట్ శ్రీ ఎ. చంద్రశేఖర్ పేర్కొన్నారు.

"ఆర్థిక, సాంఘికరంగాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల పురోగతి" అనే అంశంపై శ్రీ చంద్రశేఖర్ గత శుక్రవారంనాడు ఆర్థిక వ్యవహారాల పరిశీలనా సంస్థ హైదరాబాద్‌శాఖ కార్యాలయంలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో జనాభా పాంద్రతలోని వ్యత్యాసాలను ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను, కోస్తా ప్రాంతం, రాయలసీమ, తెలంగాణ అని మూడు మండలాలుగా విభజిస్తూ, గుంటూరు, కృష్ణా, గోదావరి, విశాఖపట్నం జిల్లాలలోజనాభాసాంద్రతఎక్కువఅనీ,విశాఖపట్నంపరిసరాలలోకొత్తపట్టణాలువెలున్నవనిచెప్పారు. కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో జనాభా సాంద్రత పెరుగుదల చూపుతున్నదనీ, ఈ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధియే ఇందుకు కారణమని చెప్పారు. రాయలసీమ మండలంలో కర్నూలు జాగా అభివృద్ధి చెందినదనడానికి నిదర్శనాలు కలవని అన్నారు. ముఖ్యంగా ఐ.టి.డి.పి ప్రాంతాలలో జనాభా సాంద్రత పెరుగుదలకు, అక్షరాస్యుల సంఖ్య పెరుగుదలకు మధ్య సంబంధం ఉందని వివరించారు.

ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. అయ్యర్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ చంద్రశేఖర్ జరిపిన పరిశీలనను శ్రీ అయ్యర్ ప్రశంసిస్తూరాష్ట్ర ఆర్థికాభివృద్ధి అవసరాలను వెలుగులోకి కొనిరావడంలో జనాభా లెక్కల శాఖ ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నదని అభినందించారు.

మంత్రులపర్యటనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఆర్థిక, పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఫిబ్రవరి 28వ తేదీన హైదరాబాదునుండిబయలు దేరి భువనగిరి వెళ్తారు, అక్కడ విద్యా విషయక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు అ తర్వాత వెల్దుర్తి (రామన్నపేట తాలూకా) వెళ్ళిఅక్కడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు, అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

* * *

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి 25వతేదీన విమానంలో ఢిల్లీకి వెళ్ళి వెళ్ళి అక్కడ 26, 27తేదీలలో జరిగేజాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో పాల్గొంటారు. తిరిగి వీరు 28వ తేదీన రాజధానికి చేరుకుంటారు,

* * *

మునిసిపల్ వ్యవహారాలు, గృహనిర్మాణ, దేవాదాయశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య 24వ తేదీన కారులో తెనాలికి బయలు దేరి వెళ్తారు. మర్నాడు ఎడ్లపల్లి సందర్శిస్తారు, 26వ తేదీన తెనాలి తాలూకాలో పర్యటిస్తారు. 27 వ తేదీన గుంటూరులో ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ మేనేజర్ల అకౌంటెంట్ల, రెవెన్యూ అధికారుల సంఘం ద్వితీయ సమావేశానికి ప్రారంభోత్సవంచేసి, శ్రీశైలం వెళ్తారు తిరిగి వీరు మార్చి 2వ తేదీనాటికి రాజధానికి చేరుకుంటారు.

* * *

సహకారశాఖా మంత్రి శ్రీతోట రామస్వామి 24వ తేదీన తాడేపల్లిగూడెంకు బయలుదేరి వెళ్తారు. మరునాడు భీమవరానికి వెళ్తారు అతర్వాత విజయవాడలోని సహకార సెంట్రల్ స్టోర్సును, భుజబలపట్నం సహకార వ్యవసాయ సంఘాన్ని సందర్శించి 28న రాజధానికి తిరిగి వస్తారు.

* * *

హోంశాఖా మంత్రి శ్రీమీర్ అహమ్మద్ అలీఖాన్, ఫిబ్రవరి 21వ తేదీన హైదరాబాదునుంచి బయలుదేరి విజయవాడ వెళ్ళారు. మరుసటిరోజు భద్రాచలం వెళ్తారు. ఫిబ్రవరి 23వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

మార్చిమొదటివారంలో నాగయ్యకు సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 21

సుప్రసిద్ధ నటుడు, చలనచిత్ర నిర్మాత, దర్శకుడు, సంగీత దర్శకుడు "పద్మశ్రీ" బహుమాన గ్రహీతఅయిన శ్రీ చిలుకూరి వి. నాగయ్యను సన్మానించడానికి రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి అధ్యక్షుడుగానూ, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కార్యదర్శిగానూ సన్మానసంఘం ఏర్పాటైంది. మార్చినెల మొదటివారంలో జరుగనున్న సన్మానోత్సవానికి భారీయెత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ సన్మాన సంఘంలో ప్రెసిడెంట్, ఫిల్మ్‌ఫెడరేషన్ అసోసియేషన్‌తో సహా నగరంలోని అనేక ఇతర సాంస్కృతిక సంఘాలకు సభ్యుత్వం ఉంది.

రాష్ట్ర రాజధాని పౌరులు సుప్రసిద్ధ నటునికి ఎలాగ ఈ సన్మానోత్సవం [illegible] ఏర్పాటైన దివ్యవేదికపై సన్మానం కార్యక్రమాలు [illegible] పాలుపంచుకుంటారు. [illegible] ప్రారంభోత్సవం చేస్తారు.

కంట్రోళ్లు తొలగింపు అవసరమని వర్తక సమాఖ్య విజ్ఞాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 యు.ఎన్ ఐ

పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహించడానికి పెట్టుబడులను ఆకర్షించడానికిగాను పరిశ్రమల రంగంలో ధరల కంట్రోళ్ళను తొలగించాలని పన్నులనుకూడా చాలావరకు తీసివేయాలని భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

ఆర్థిక, ద్రవ్యవినియోగ, తత్సంబంధమైన ఇతర విధానాలలో అనిశ్చితధోరణులకు స్వస్తిచెప్పవలసిందిగా సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నాలుగవ ప్రణాళికను రూపొందించే విషయమై కొన్ని సూచనలు చేస్తూ ప్రచురించిన కరపత్రంలో సమాఖ్య పై సూచనలు చేసింది.

రైల్వే హమాలీల కోర్కెల దినం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21

హైదరాబాద్, సికిందరాబాద్, కాచిగూడ రైలుస్టేషన్లకు చెందిన మమారు 1000మంది హమాలీలు తమ "కోర్కెల దినం" సందర్భంగా నిన్న ఊరేగింపు జరిపారు.

సెంట్రల్ రైల్వే హమాలీల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. రాధాకిషన్ ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

తమ కోర్కెలను వివరిస్తూ ఆయా రైలుస్టేషన్ల అధికారులకు మెమొరాండం సమర్పించారు.

సికిందరాబాద్ డివిజన్‌లోని ఇతర ప్రధాన కేంద్రాలలోకూడా హమాలీలు కోర్కెలదినం జరిపారు.

వారి కోర్కెలలో ప్రధానమైన అంశాలు, 100 క్వింటల్స్ బరువుకు 5 రూపాయల వంతున మోత కూలి మంజూరు, హమాలీల సంఖ్యను రెట్టింపు చేయడం, హమాలి సహకార సంఘాల స్థాపనకు ప్రోత్సాహం వాటికి పరిగణన.

సెకండరీ పబ్లిక్ పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థన

తిరుపతి, ఫిబ్రవరి 21 (పి టి ఐ)

హిందీ వ్యతిరేక ఆందోళన ఫలితంగా తరగతులను పస్పెండ్ చేయడం వల్ల పాఠాలు పరిగా జరగలేదని అందువల్ల 1965 సెకండరీ పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ, తిరుపతిలోని ఆరవపారం విద్యార్థుల సంఘము లనేక మంది ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నందరెడ్డికి, విద్యాశాఖ డైరెక్టర్‌కు టెలిగ్రాములు పంపించారు.

సరిహద్దులలో ప్రమాదం తొలగిపోలేదని మంత్రిచవాన్ హెచ్చరిక

బాంబే, ఫిబ్రవరి 21 (పి టి.ఐ)

విదేశ దురాక్రమణలనుండి మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి గాను జాగరూకతతోనూ అప్రమత్తంగా ఉండాలని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ అన్నారు.

మాజీ సైనికుల వార్షిక సమావేశంలో ప్రసంగించిన సందర్భంలో శ్రీ చవాన్ పై విధంగా అన్నారు.

హిమాలయ సరిహద్దు ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ చైనీస్ దళాలు కందకాలత్రవ్వుకుని సర్వసన్నద్ధంగా ఉండడం దృష్ట్యా ప్రమాదం తొలగిపోలేదని రక్షణమంత్రి అన్నారు.

బందన్‌కల్ యువజన సంఘ ఎన్నికలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 21

సిరిసిల్ల తాలూకా బందన్‌కల్ గ్రామంలో యువజన సంఘ ఎన్నికలు ఇటీవల జరిగాయి. లింగన్నపేట గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ పద్మారెడ్డి యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి. కొండ, రాజలింగం ఈ ఎన్నికలను నిర్వహించారు.

అధ్యక్షుడుగా శ్రీ గుడ్డలింగం కార్యదర్శిగా తుపాకుల వెంకయ్యఎన్నికైనారు.

శ్రీ సంజీవరెడ్డి నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 21 ఎ.ఎన్.ఎన్

కేంద్రగనులమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు ఇక్కడికివచ్చారు. విమానాశ్రయంలో పలువురు అధికార, అనధికార ప్రముఖులు మంత్రులు ఆయనకు స్వాగతమిచ్చారు,

అస్సాంలో కామరాజ్ పర్యటన

గౌహతి, ఫిబ్రవరి 21 (పి టి.ఐ)

మార్చి 14 నుండి 21 తేదీవరకు అస్సాం సందర్శించనున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేపాలో కూడా రెండురోజులు వర్యటిస్తారు.

న్యూయార్కులో భారతీయ సాంస్కృతిక ప్రదర్శనం

న్యూయార్కు, ఫిబ్రవరి 21

న్యూయార్కు మెట్రోపాలిటన్ మ్యూజియమ్‌లో ప్రస్తుతం భారతదేశపు సంస్కృతిని గురించి ప్రదర్శనం ఒకటి చూపబడుతున్నది. దీనికి "ఎడ్వెంచర్ ఇన్ ఇండియా"అని పేరుపెట్టారు. ఈ ప్రదర్శనంలో భారతదేశ సంస్కృతీ చరితకు సంబంధించిన వివిధ అంశాలను చూపుతున్నారు మార్చి 21 నరకు మెట్రోపాలిటన్ మ్యూజియమ్‌లో భారతీయ ప్రాచీన శిల్పకళ గురించి చూపుతున్న బృహత్తర ప్రదర్శనానికి అనుబంధంగా ఇది జరుగుతున్నది.

ఈ "ఎడ్వెంచర్స్ఇన్ ఇండియా" ప్రదర్శనంలో రకరకాల అద్దాలు, చిత్రకళా ఖండాలు, వస్త్రాలు, జలవర్ణ చిత్రాలు చూపుతున్నారు.

పదిహేడవ, పద్దెనిమిదవ శతాబ్దాల భారతీయ సూక్ష్మ రూప చిత్రకళలు చూస్తే వాటిమీద విదేశీ ప్రభావం కనపడుతుంది. మొట్టమొదటి ఈ చిత్రకళాఖండాలలో అక్బర్ చక్రవర్తి ఒక రాజదూత మంచి కానుకలు స్వీకరిస్తున్నట్టు చూపుతున్నది మరొక చిత్రం ఒక ఇటాలియన్ ఎంగ్రేవింగ్ చూచిన మీదట వ్రాసినది. మరొకటి "ఉన్నిదుస్తులలో ఉన్న ఒక ఐరోపీయుని చిత్రం" వీటినిచూస్తే 10 వ శతాబ్దపు బెల్జియమ్ చిత్రకళాప్రభావం భారతీయ చిత్రకళ మీద పడినట్టు తెలుస్తుంది. ఈ ప్రదర్శనలో ఆంగ్లేయ వాస్తు శిల్పి బ్రాసిన వైస్రాయి భవనం (ఇప్పటి రాష్ట్రపతి భవన) వాస్తు శిల్పి నమూనాలుకూడా ఉన్నాయి వీటిని రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ సంస్థ 1948 లో మెట్రోపాలిటన్ మ్యూజియమ్‌కి బహూకరించింది.

సెంట్రల్ రైల్వే నోటీసు

మన్మాడ్-కాచిగూడ మధ్య నడుపు 551 డౌన్, 552 అప్ గోదావరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్లలో 1965 మార్చి ఒకటవ తేదీనుండి రెండు పెట్టెలు కల మూడవ తరగతి స్లీపర్ కోచ్‌ని ప్రవేశపెట్టడం జరుగుతుంది.

క్రైస్
లెదర్ వర్క్స్
కోఠీ బ్యాంక్ స్ట్రీట్,
హైదరాబాదు
ఫోన్ నెం 45449
మన్నికగల సుందరమైన సూట్ కేసులు. ఎయిర్ బ్యాగులు డాక్టర్స్ బ్యాగులు
లెదర్ లెక్సిస్ ఫైల్ కేసులు.
క్యాబ్రాస్ హోల్డాళ్ళు
ఇంకా ఇతర ప్రయాణోపయోగ వస్తువులు అధునికమైన సమూనాలలో బహూకరణ వస్తువులు చక్కగా తయారింగ్ కూడా చేసి ఇవ్వగలము.

నాగా శాంతిస్థాపక సంఘం చర్చలు

షిల్లాంగ్ ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

నాగా రాష్ట్ర సమస్య పరిష్కార మార్గాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలపై శాంతి సంస్థాపక సంఘం నేటి ఉదయం రెండు గంటలపేపు చర్చలు జరిపింది.

అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా నివాస భవనంలో ఈ సంఘం సమావేశమైనది.

కాల్పుల విరమణ కాల పరిమితిని మార్చి 6వ తేదీ తరువాత కూడా కొనసాగించే విషయం కూడా చర్చకు వచ్చినట్టు ఈ సంఘంలోని మరి ఇద్దరు సభ్యులైన శ్రీజయప్రకాశ్ నారాయణ్ రెవరెండ్ మైఖెల్ స్కాట్ ఉభయులు సమావేశానంతరం పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈ నెల 24వ తేదీన షేన్యాదద్దరిగే శాంతి చర్చలలో పాల్గొనడానికి శ్రీ నారాయణ్, రెవరెండ్ స్కాట్ ఉభయులూ నేటి మధ్యాహ్నం ఇక్కడి నుండి పయనమై వెళ్ళారు.

శ్రీ జి. వెంకటస్వామి నిరాహార దీక్షా ప్రయత్నం విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఎ ఎన్. ఎన్.)

రేపు నిరాహారదీక్షను ప్రారంభించనున్నట్టు లోగడ ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి తమ ప్రయత్నాన్ని విరమించుకొనినారు.

విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జి.వి. నరసింగరావు ఇంటి ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించాలని శ్రీ వెంకటస్వామి సంకల్పం.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచనపై కార్మిక నాయకులు శ్రీ టి. అంజయ్య, శ్రీ హాషిమ్, శ్రీ జి వెంకటస్వామి మంత్రి శ్రీ ఎ పి. సుబ్బారెడ్డిని కలిసి విద్యుచ్ఛక్తి కార్మికుల సమస్యలను గురించి చర్చించారు. దీక్షా ప్రయత్నాన్ని విరమించమని, కోర్కెలను పరిశీలించగలమని మంత్రి బృందం సూచన మేరకు శ్రీ వెంకటస్వామి దీక్షా ప్రయత్నం మార్చుకున్నారు.

పుస్తకాల ముద్రణ పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

గ్రంథాలు అత్యుత్తమంగా ముద్రించి, ప్రచురించినందుకుగాను ప్రభుత్వ బహుమతులు ఇచ్చే నిమిత్తం అడ్వర్టయిజింగు దృశ్య ప్రచారశాఖ డైరెక్టరు కార్యాలయం త్వరలోనే 10వ వార్షికపోటీ ఏర్పాటు చేస్తున్నది. 1965 మార్చి 15వ తేదీలోగా గ్రంథ ప్రచురణ కర్తలు, ప్రచురణ సంస్థలు తాము ముద్రించిన గ్రంథాలను పోటీకి పంపవచ్చును. అయితే పూర్తిగాభారత దేశంలోనే గ్రంథముద్రణ, ప్రచురణ జరిగిన పుస్తకాలు మాత్రమే ఈ పోటీకి పంపుకోవాలి.

ఈకింది తరగతులకి చెందిన పుస్తకాలు పోటీకి పంపవచ్చును.

బహుమతులు

పిల్లల పుస్తకాలు కళలకు సంబంధించిన పుస్తకాలు, ఇంగ్లీషులో ప్రచురించిన పుస్తకాలు, భారతీయ భాషలలో ప్రచురించిన పుస్తకాలు. ఇంగ్లీషులో ప్రచురించిన దినపత్రికలు. భారతీయ భాషలలో ప్రచురించిన దినపత్రికలు ముద్రణ కర్తకు. ప్రచురణకర్తకూ.

ప్రదర్శన నిమిత్తం ప్రచురించినఅడ్వర్టైజుమెంట్లు సమూనా తయారీదారుకూ, అడ్వర్టైజు చేసిన వారికి.

కళలకు సంబంధించిన పత్రికలు. ఇంగ్లీషులో ప్రచురించే వార్షిక పత్రికలు కాక ఇతర వార, పక్ష మాసపత్రికలు భారతీయ భాషలలో ప్రచురించేవార్షిక పత్రికలు కాక ఇతర వార, పక్ష మాస పత్రికలు ముద్ర, ప్రచురణ కర్తకు.

ఇనిగార్ ఫోల్డర్లు, కాలెండర్లు, డైరీలు, ప్రచారంకొరకు ప్రచురించే చిన్న పుస్తకాలు, వార్షిక పత్రికలు, బంగీలు మొదలైనవాటికై అంటించే టికెట్లు, ఉత్తమంగా ముద్రించినందుకూ పుస్తకాలు అత్యుత్తమంగా వైండు చేసినందుకూ, పుస్తకాలు అత్యుత్తమంగా అలంకరించినందుకూ బొమ్మల ప్రచురణకూ కూడా పోటీ ఏర్పాటు చేసి అత్యుత్తమంగా ఎన్నికైనవారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

పైవేటు పరిశ్రమలకు విదేశీ సహాయ సమకూర్పు పద్ధతిపై పునఃపరిశీలన

పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులకు మాలవీయా లేఖ; టి. టి. కె. విధానంపై నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (యు. ఎన్. ఐ)

పైవేటు రంగంలో పరిశ్రమలను అభివృద్ధిపరచడానికి విదేశీసహకారాన్ని పొందే విషయంపై పునఃపరిశీలన జరపాలనే తమ వాదనను బలపరచవలసినదిగా కోరుతూ పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు లేఖలు వ్రాసారు.

ఈ సమస్యను గురించి బాగా పరిశీలించవలసినదిగా ప్రధానిని కోరినట్టు ఆయన పేర్కొన్నారు.

"విపరీతంగా సౌకర్యాలుకల్పించడం ద్వారా పైవేటు రంగానికి సహకరించే విదేశీయులను మెప్పించడానికి ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి యత్నిస్తున్నారని శ్రీ మాలవీయా విమర్శించారు.

పారిశ్రామిక విధానంపై బాగా ఆలోచించి రూపొందించుకున్న పరిశ్రమ నుండి "మసం" పైదొలుగుతున్నట్టు గత సంవత్సర బడ్జెట్ సమావేశముప్పటినుండీ శ్రీ టి. టి. కె చేస్తున్న ప్రకటనలవల్ల రుజువవుతున్నదని ఆయన తమ లేఖలో పేర్కొన్నారు.

పరిశ్రమల యేర్పాటుకు విదేశీ పారిశ్రామికవేత్తలు నేరుగా అనుమతి పొందవచ్చునని ప్రభుత్వంచేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ భారతదేశంలో ఎవరి నుండి తమకు సహకారం లభించాలో [illegible] ఆయుధాలు [illegible] కలుపుకోవడానికి పర్చాలు చేసుకుని [illegible] భవిష్యత్తు నేకలతియుకోవడానికి [illegible] పాలుపంచుకుంటారు [illegible] ప్రాంతంలోని [illegible] ప్రారంభోత్సవం చేస్తారు.

సగరానికి స్వామి చిదానంద 23 న రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఋషీకేశ్ దివ్యజీవన సంఘ అధ్యక్షులు స్వామి చిదానందజీ రాష్ట్రపతికి విజ్ఞాపనంతో ఈ నెల 23 న ఢిల్లీనుండి ఇక్కడికి వస్త

పరిపాలనా భాషా సమస్యపై వివాదం కేవలం అనుచితం

పరిపాలనలో అన్నిస్థాయిలలోను దేశభాషలను ప్రవేశపెట్టాలని విద్యావేత్తల సలహా

పూనా, ఫిబ్రవరి 22 (పి.టి.ఐ.)

దేశ పరిపాలనా భాషాసమస్యఅదేదో హిందీ, హిందీయేతర రాష్ట్రాలకూ మధ్య పెద్ద వివాదం కింద తయారైనట్టుగా చిత్రింపబడటంపట్ల పశ్చిమ భారత దేశంలోని తొమ్మిది మంది ప్రముఖ విద్యావేత్తలు తమ శిష్య విచారాన్ని ప్రకటించారు.

మన ప్రజాస్వామిక వ్యవస్థ సవ్యంగా కొనసాగాలంటే రాష్ట్రాలలోను, కేంద్రంలోను అన్ని స్థాయిలలో దేశ భాషలను పరిపాలనా భాషలుగా ప్రవేశపెట్టడం సముచితం. అత్యవసరం అని, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు దేశభాషలలో పరిపాలన సాధించడంఎంతో అవసరమని హిందీ, హిందీయేతరభాషా రాష్ట్రాలన్నిట్లోను ఇదే అభిప్రాయం సర్వసాధారణంగా ఉందని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాంతీయభాషల ప్రయోజనాలకు భంగం కలిగే విధంగా హిందీని అత్యధికంగా వినియోగించడం తగదని, అన్ని ఛందస్సులకు ఏ రాష్ట్రానికి కాబోయే భాషను వినియోగించడానికి అవకాశం కలుగజేస్తూ సంధికాలంలో అనవసరమైన ఇబ్బందులు కలుగకుండాజాగ్రత్త వహించడం అవసరమని విద్యావేత్తలు సూచించారు.

అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాల వారు సమిష్టి ఆశయాలకు, ప్రయోజనాలకు తగు ప్రాధాన్యమిచ్చినట్లయితే పరిపాలనా భాషా సమస్య విషయంలో అందరికీ సంతృప్తి కరమైన పరిష్కారం కుదురడం అసంభవ మేమాత్రం కాదని అంగీకృత విభాగాన్ని ఎట్లా అమలు పరచడమన్న వివరాలపై కూడా మలభంగానే అంగీకారం కుదరగలదని వారు తమ గట్టి విశ్వాసాన్ని ప్రకటించారు.

ప్రకటనపై దిగువవారు సంతకాలు చేశారు.

పూనా యూనివర్సిటి వైస్ ఛాన్సెలర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్, కర్ణాటక యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ డి.సి.పావతే, కొల్హాపూర్ శివాజీ యూనివర్సిటి వైస్ ఛాన్సెలర్ శ్రీ వి జి. పావెర్, గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ డైరెక్టరు శ్రీ డి. ఆర్. గాడ్గిల్, గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ ఎల్. ఆర్. దేశాయి, చారుతర విద్యానుండలి చైర్మన్ శ్రీ హెచ్. యం. పటేల్, గుజరాత్ వల్లభ విద్యానగర్‌కు చెందిన శ్రీ పి వి. కాణే.

నగరంలో సాంఘిక సంక్షేమదినోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 21

సాంఘిక సంక్షేమ మహాసభ కార్యకలాపాలకూ, ఇతర సంస్థల కార్యకలాపాలకూ మధ్య సమన్వయం సాధించడం అవసరమని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ అన్నారు.

సాంఘిక సంక్షేమ భారత మహాసభ రాష్ట్రశాఖవద్ద నిన్న జరిగిన ఉత్సవాల సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కలవారు, లేనివారి మధ్యకల అఘాతాన్ని పూడ్చే కృషిలో సాంఘిక సంక్షేమరంగం ప్రముఖపాత్ర నిర్వహించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నిస్వార్థ కార్యకర్తల సహకారాన్ని ఈ మహాసభ సంపాదించాలని ఆయన అన్నారు.

సంఘ సేవా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని శ్రీనారాయణ్ దాస్ అన్నారు

శ్రీయుతులు కె. వి. నరసింహారావు, హన్స్‌రాజ్ పక్వేవా, అహమద్ అలీ, శ్రీయుతులు మునీర్ జహీర్, నిజాంగారం ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జానకిప్రసాద్ వందన సమర్పణ చేశారు.

చైనా టాన్‌జానియా మైత్రీ ఒడంబడిక

పెకింగ్, ఫిబ్రవరి 20 (రాయిటర్)

చైనా, టాన్‌జానియా రిపబ్లిక్‌ల మధ్య మైత్రీ ఒడంబడికపై నేడిక్కడ సంతకాలు జరిగాయని నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

ఈ ఒప్పందం చైనా ప్రెసిడెంట్ లీషావ్ చీ, ప్రస్తుతం ఈ దేశంలో పర్యటిస్తున్న టాన్‌జానియా అధ్యక్షుడు జూలియస్ కె రేడి సంతకాలు చేశారు.

దేశభక్తి ప్రబోధం చెయ్యాలని కవులకు ఇబ్రాహిమ్ ఉద్బోధ

పాలియాలా, ఫిబ్రవరి 21 (యు.ఎస్.ఐ)

ప్రజలలో దేశభక్తిని ప్రబోధించవలసిందిగా పంజాబ్ గవర్నర్ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్ కవులను ఉద్బోధించారు.

జాతీయ నిర్మాణ కార్యక్రమాలపట్ల ప్రజలకు ఆసక్తి కలిగించాలని కూడా కవులను గవర్నర్ కోరారు.

సెంట్రల్ పబ్లిక్ ఆడిటోరియమ్‌లో నిన్న వార్షిక ముషాయిరా జరిగిన సందర్భంలో గవర్నర్ పై విధంగా అన్నారు.

నగరంలో వచ్చే నెల అమెరికా విద్యార్థి బృంద ప్రదర్శనలు

మద్రాసు, ఫిబ్రవరి 21

ప్రోహో (యుటా రాష్ట్రం)లోని బిగామ్ యంగ్ యూనివర్సిటీకి చెందిన ఇరవై అయిదు మంది అమెరికన్ విద్యార్థి నటినటులు వచ్చే మాసంలో దక్షిణ రాష్ట్రాలలోని పాలుగు నగరాలలో విశేష ప్రదర్శనలిస్తారు.

ఈ ప్రదర్శనలు మద్రాసులో మార్చి 2,3 తేదీలలో జరుగుతాయి. మార్చి 6,7 తేదీలలో తిరువనంతపురంలోనూ, మార్చి 9,10 తేదీలలో బెంగుళూరులోనూ, మార్చి 12,13 తేదీలలో హైదరాబాద్‌లోనూ ప్రదర్శనలిస్తారు.

నాల్గవ ప్రణాళికలో ధరల విషయమై దృఢతర వైఖరి

జాతీయార్థిక వ్యవహారాల పరిశోధనా మండలి సమావేశంలో నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ)

నాలుగవ పంచవర్షప్రణాళికలో ధరల విషయమై దృఢతరమైనవిధానమవలంబించాలని ప్లానింగ్ నిపుణులు, విధాననిర్ణేతలు అర్థికశాస్త్రవేత్తలు పారిశ్రామికులు నేడిక్కడ ఆర్థిక వ్యవహారాల జాతీయ పరిశోధనా మండలి వార్షికోత్సవ సందర్భంగా జరిగినసమావేశంలో పొక్కి చెప్పారు.

ఈసందర్భంలోపాల్గొంగించిన వారిలో ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ అశోక్ మెహతా ఒకరు

కేంద్ర పరిశ్రమలు, సరఫరా శాఖల మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, ప్రముఖ పారిశ్రామికవేత్త లాలా భరత్‌రామ్, మండలి డైరెక్టర్ జనరల్ శ్రీ పి.ఎస్ లోకనాథన్ ఉన్నారు.

శ్రీ అశోక్ మెహతా చర్చనుప్రారంభిస్తూ సముచితమైన ధరల విధానాన్ని అమలు పరచడంలో సాంఘిక ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుతోవా నిర్మించాలని, ఉత్పాదక శక్తిని ముఖంగా విస్తృతం చేయడం మొట్ట మొదటి అవసరమని శ్రీ మెహతా అన్నారు.

వ్యవసాయ రంగానికి సర్వోపరి ప్రాధాన్యం లభించాలని, ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలనికూడ శ్రీ మెహతా అన్నారు.అభివృద్ధిపాధన మార్గం అనేక క్లిష్టతలతో కూడుకొని ఉన్నదని ఎంతో త్యాగం అవసరం కాగలదని ఆయన అన్నారు.

అహార ధాన్యాల ధరలపై కొంత భారాన్ని భరించక తప్పదని శ్రీ టి. యస్. సింగ్ అన్నారు. అసలు ఇబ్బందులు వ్యవసాయ రంగంలోనే ఉన్నాయని,రైతుకు తన బడ్జెటును సర్దుబాటు చేసుకోవడంతోనే సరిపోతున్నదనికూడ ఆయన అన్నారు.

అర్థికాభివృద్ధికి ప్రోత్సాహం చేకూర్చేందుకు అనువైనటువంటి వేతన విధానం అనుసరించడం చాలా అవసరమని కూడా ఆయన అన్నారు.

పారిశ్రామిక వేత్తల ప్రతినిధి లాలా భరత్‌రామ్ మాట్లాడుతూ వినిమయ వస్తువులు చాలినంతగా ఉత్పత్తి కాకపోవడమే ధరలు పెరుగడానికి హేతువని వాదించారు. వస్తు వినిమయంపై కంట్రోలు విధించాలని ఆయన సూచించారు.

డాక్టర్ పి యస్. లోకనాథన్ ఉపసంహార వాక్యాలు చెబుతూ వ్యవసాయ ధరల స్థిరీకరణకు సర్వోపరి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

బండికిందపడి ఇద్దరు పిల్లల మృతి

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 21

జాబాన్స్‌వాడా తాలూకా ఖంతోల్ గ్రామంలో యిద్దరు చిన్న పిల్లలు ఆడుకొంటున్నప్పుడు వారిపైన నుండి ఒక రెండెడ్ల బండి పోవటంవల్ల ఆ యిద్దరు బాలురు చనిపోయారు, ఆ రెండెడ్ల బండి చనిపోయిన పిల్లల కుటుంబం వారిదే.

అధికార భాషాచట్టం సవరణ బిలును రాష్ట్రాలకు పంపలేదు

పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధాని శాస్త్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 పి.టి.ఐ)

అధికార భాషా చట్టానికి సవరణ ప్రతిపాదిస్తూ ఆ సవరణ ముసాయిదాను కేంద్ర ప్రభుత్వంరాష్ట్రాలకు పంపలేదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది. అట్టి ముసాయిదానుఎవరైనా పంపి ఉన్నా పక్షంలో వారు కేవలంతమ వ్యక్తిగత హోదాలో పంపి ఉంటారని ఆయన అన్నారు.

అధికార భాషా చట్టం సవరణకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకుపంపి, పార్లమెంటరీ పార్టీకిమాత్రం తెలియపరచలేదని శ్రీ డి. ఎస్. తివారి (వీహెచ్) ఫిర్యాదు చేసిన మీదట ప్రధాని శాస్త్రి పై విధంగా వివరణనిచ్చారు.

ఇది ఇలాఉండగా పాషా వివాదంపై నేడుఇక్కడ ఉన్నతస్థాయిలోకొనసాగిన చర్చలలో, సమస్యా పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలను రూపొందించలేక పోయినట్టు తెలుస్తున్నది. అధికారభాషా సమస్యపై చర్చ జరిపే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఈనెల 23, 24 తేదీలలో ఏర్పాటైన విషయం పాఠకులకు విదితమే.

ఒకరోజు ముందు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

కేంద్ర మంత్రివర్గం నుండి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఓ. వి. అళగేశన్‌ల రాజీనామాలను పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కొందరు సభ్యులు విమర్శించారు.

కరాచీకి ఇండియా తీవ్ర ఆక్షేపణ

కరాచీ, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

పాకిస్తాన్ పత్రికలు రేడియోలో భారత వ్యతిరేక దుష్ప్రచారం భారీయెత్తున కొనసాగుతున్నందుకు కరాచీలోని భారత హైకమిషన్ పాక్ విదేశాంగ శాఖకు నేడు తీవ్ర ఆక్షేపణ తెలిపినది.

నేడే కరాచీ ఇంగ్లీషు దిన పత్రిక "డాన్" కాశ్మీర్ సమస్యపై ఒకకార్టూన్ ప్రకటించినది. ఆకార్టూన్‌లో కాశ్మీర్ సరిహద్దులపై పడి ఉన్న ఒక అమ్మాయిగానూ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చేతిలో పట్టుకొని ప్రక్క నిలబడ్డట్టుగాను చిత్రించారు.

ప్రధాని శాస్త్రితో ఆఫ్ఘన్ ప్రధానమంత్రిమహమ్మద్ యూసుఫ్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి టి. ఐ)

ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని మహమ్మద్ యూసుఫ్ భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలిసి నేడు 75నిముషాల పాటు చర్చలు జరిపారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, విద్యామంత్రి యం. సి. చాగ్లాకూడా నేడు ఆఫ్ఘన్ ప్రధాన మంత్రిని కలిసారు.

ఫిన్లాండ్ అధ్యక్షునికి బొంబాయిలో వీడ్కోలు

బొంబాయి ఫిబ్రవరి 21 (యు ఎస్ ఐ

భారతదేశంలో పదిరోజులుఅధికారిక పర్యటన జరిపిన అనంతరం ఫిన్లాండ్ అధ్యక్షుడు డాక్టర్ ఉర్హో కెక్కొనెన్ ఆయన పత్నిమణి నేడు స్వదేశానికి బైల్దేరి వెళ్తారు.

మహారాష్ట్ర గవర్నర్ పి.వి. చెరియన్, ఉన్నతాధికారులు ఫిన్లాండ్ అధ్యక్షునికి విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

డాక్టర్ కెక్కొనెన్ బొంబాయి సందర్శించినప్పటి ఫోటోల ఆల్బమ్‌ను ఆయనకు నేడు బహూకరించారు.

18వ సంయుక్త వారం!

వి.ఎస్.ఫిలిమ్స్

రామదాసు

బసంత్ -హైదరాబాద్

సెలక్ -బొల్లారం

ఆటలసమయాలు: 1-00, 5-00, 9-00

టి వోలి

(జంటనగరాలలో చలనచిత్ర ప్రదర్శనలో పైనీర్లు)

రేపే ప్రారంభం!

వార్నర్ బ్రదర్స్

GYPSY

తారా: రొసాలిండ్ రస్సెల్, పటాలీవుడ్, కారెల్ మాడ్రెడ్

కామెడీ, డ్రామా, పాట, నాట్యం అన్నిటి సమ్మిశ్రితంతో వినోదాత్మక చిత్రం.

ఆఖరు రోజు:

Alone Against Rome

దీపక్ -హైదరాబాద్

రోజూ:- 2-30; 6-15, 9-30

భరత్ పిక్చర్స్ వారి మ్యూజికల్ హిట్ మూవీ

సుమంగళి

దర్శకుడు: అడుర్తి సుబ్బారావు

నిర్మాత: గోవిందరాజులు

సాగర్ -హైదరాబాద్

ప్యారడైజ్ -సికిందరాబాద్

రోజూ 3 ఆటలు

నేడే చూడండి నేడేచూడండి!

శ్రీ కన్నన్ పిక్చర్స్

దొంగ బంగారం

(తెలుగు)

తారా: దేవిక యం.జి. రామచంద్రన్, వీరప్ప, యం ఆర్. రాధ, అశోకన్ తదితరులు

దర్శకత్వం: ఎన్. రెడ్డి సంగీతం: సత్యం

రాజేశ్వర్ సికిందరాబాద్

రీగల్ హైదరాబాద్

ఆటల సమయాలు

2-45, 6-15, 9-30 6-30, 9-30

14 వ వారం! నేడే చూడండి

మూడవ వారానికి

పాండవ వనవాసము

దర్శకత్వం K.కామేశ్వరరావు... నిర్మాత:A S.R.ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్ -సికిందరాబాద్

రోజూ 3 ఆటలు

8 వ సంయుక్త వారం!

శ్రీ వాణిఫిల్మ్స్

నాదీ ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి. రంగారావు

సంగీతం: ఎస్. సుదర్శనం

తారా: ఎన్ టి. రామారావు పద్మిని, జమున ఎస్. వి. రంగారావు హరనాథ్ ఛాయాదేవి, రమణారెడ్డి

కమల్ -హైదరాబాద్

2-30, 6-00 9-30

అంజలి-సికిందరాబాద్

2-15, 6-00, 9-30

రాజా-వరంగల్

నాగేశ్వర్-కొత్తగూడెం

—ముసిస్ ప్రైవేట్ లిమిటెడ్, విడుదల—

కిటకిటలాడే ప్రేక్షకులతో 4వ సంయుక్తవారం

వీనులవిందైన సంగీతం. మనోహరశృంగారం, ఉత్తమ వినోదంకోసం ప్రతివారూ దర్శించ సఫలమవుతున్న చిత్రం

అనుపమా ఫిలిమ్స్

తయారాల జంపాల

నిర్మాత, దర్శకుడు: కె. వి. తిలక్

తారా: ఇగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, చదలవాడ, పేరుమాళ్లు వాసంతి, సూర్యకాంతం రమణారెడ్డి మీనాకుమారి

జమరుద్ (ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30,6-15, 9-30

అలంకార్ -సికింద్రాబాద్

అలంకార్ (సికింద్రాబాద్)లో స్త్రీలకు ప్రత్యేకంగా సీట్ల దర్శాటు

మరియు శ్రీనివాస్ -వరంగల్ లో 2వ వారం

ది వూడ్డ్‌పిక్చర్స్

పాకిస్తాన్ నుండి తిరిగి వస్తున్న నాగ విద్రోహులను అటకాయించడానికి చర్యలు

షిల్లాంగ్, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ.)

సైనిక శిక్షణ కొరకు పాకిస్తాన్ వెళ్ళిన నాగా విద్రోహులు తిరిగి వస్తున్నట్టు ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

నాగావిద్రోహులు శిక్షణకొరకు గత అక్టోబర్ నెలలో పాకిస్తాన్‌కు వెళ్లారు. హాగా విద్రోహులను తిరిగి రానివ్వకుండా సరిహద్దుల పొడవునా గట్టి కావలా ఏర్పాటుచేసినట్టు తెలుస్తున్నది.

మనదేశంచెల్లించవలసిన విదేశీరుణం 140 కోట్లు

ఆర్థిక పరిశీలన నివేదికలో వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం విదేశీ రుణాల క్రింద 140 కోట్ల రూపాయలను చెల్లించవలసి వున్నది.1960-61లో ఈ సందర్భంలోనే 50 కోట్ల రూపాయలను చెల్లించింది. నేడు పార్లమెంట్‌కు ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి అందచేసిన ఆర్థిక పరిశీలన నివేదికలో ఈ ఏడాది విదేశీ రుణాల నిమిత్తం చెల్లించవలసిన 140 కోట్ల రూపాయలలో 83 కోట్ల 30 లక్షల మొత్తం రుణాల బాకాకు, 56 కోట్ల 70 లక్షలు వడ్డీ బాకాకు జమపడగలవని తెలుపబడింది.

ఈ ఋణభారం పెరుగుదల వల్ల భారత ప్రభుత్వం దేశ అభివృద్ధి నిమిత్తం అనుకూల షరతులపై స్వల్పవడ్డీకి దీర్ఘకాలిక పద్ధతులపై అప్పులను తీర్చడానికి వీలుగా ఆర్థిక ఋణసహాయం చేయవలసిందని మిత్రదేశాలను కోరినట్టు ఆర్థిక పరిశీలన నివేదిక పేర్కొన్నది.

నగరంలో గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

హైదరాబాద్ కేంద్రంగా గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పరిశీలన ఉన్నట్టు తెలుస్తోంది.

అమెరికాకు భారత వస్త్రాల ఎగుమతులు రెట్టింపు పెరుగుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 20

వస్త్రాల ఎగుమతులకు సంబంధించిన జెనీవా దీర్ఘకాలిక ఒప్పందం క్రింద ఇండియా 1964 అక్టోబరు, డిసెంబరు నెలలమధ్య కాలంలో అమెరికాకు అంతకు ముందు సంవత్సరం అదేకాలంలో ఎగుమతిచేసిన దానికి రెట్టింపు వస్త్రాలను అమ్మింది.

అమెరికా వాణిజ్యశాఖవారు ఇంటర్ ఏజన్సీ ఎడ్మినస్ట్రేటివ్ కమిటీ తరపున జారీచేసిన అంకెల వివరాలను బట్టి 1963లో, జెనీవా దీర్ఘకాలిక ఒప్పందం జరిగిన రెండో సంవత్సరం మూడో నెలలో అమెరికా ఇండియానుంచి 22,20,000 చదరపు గజాల వస్త్రం కొన్నది. కాగా 1964 డిసెంబరులో అమెరికా ఇండియానుంచి 43,09,000 చదరపు గజాల వస్త్రం తెప్పించుకొన్నది.

రెండో సంవత్సరం తొలిపాదంలో అంటే 1963 అక్టోబరు-డిసెంబరు మధ్య కాలంలో అమెరికా 84 21,000 చదరపు గజాలు నూలువస్త్రాలను ఇండియానుంచి దిగుమతి చేసుకొన్నది. 1964 అక్టోబరు-డిసెంబర్ మధ్య కాలంలో 1,09,20,000 చదరపు గజాలు వస్త్రం కొన్నది.

గంగాశరణ్ సిన్హా తిరిగి పి.ఎస్.పి.లో చేరే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

రాజ్యసభ సభ్యులు శ్రీ గంగాశరణ్ సిన్హా తిరిగిత్వరలో ప్రజాసోషలిస్టు పార్టీలో చేరవచ్చునని తెలుస్తోంది.

ప్రజా సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షులుశ్రీసిన్హా(సోషలిస్టుపార్టీ).పి.ఎస్.పి విలీనం అయిన తరువాత పార్టీ నుండి బహిష్కారం చేసి రాజ్య సభలో ఇండిపెండెంట్ సభ్యునిగా ఉంటున్నారు.

మాస్కో కమ్యూనిస్టు సభకు భారత ప్రతినిధి వర్గం

త్రిచూర్, ఫిబ్రవరి 21 (పి.టి.ఐ.)

వచ్చే మార్చినెల మొదటి వారంలో మాస్కోలో జరగనున్న అంతర్జాతీయ కమ్యూనిస్టుమహాసభకు భారతకమ్యూనిస్టు పార్టీ (మితవాదులు) ప్రతినిధివర్గంలోగా శ్రీయుతులు యస్. ఎ. డాంగే, ఎస్. జి. సర్దేశాయ్, తాను వెళ్తున్నట్టు శ్రీ పి. రాజేశ్వర్ రావు విలేకరులతో ప్రకటించారు.

పార్టి కార్యవర్గం ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమై కేరళ ఎన్నికలు పరిస్థితిని సమీక్షించినదని శ్రీ రాజేశ్వరరావు తెలియజేసారు.

భాషా సమస్యపై కూడాకార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పార్టీవాయకులు కేరళలోపర్యటించి కమ్యూనిస్టుపార్టీ, రివిజనిస్టుపార్టీ, కొందరు ఇండిపెండెంట్లతో ఏర్పడిన ఐక్యసంఘటన ప్రచారం చేయగలరని శ్రీ రావు తెలియజేసారు



Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal B.M.E.E. Editor: Gora Sastry

ఆకాశవాణి

మంగళవారం 23-2-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 మంగళాభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి కిలే) 6-55 మాతృముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 పరూర్ సుందరం అయ్యర్, 7-45 బి జి. జోషి. పరోక్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడవలె. 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-15 మంగళా పోక్‌చార్: భజన్‌గీత్ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలే) 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసుల 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బి. జి. జోషి: పరోక్ 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి కిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థులకార్య 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే) 8-00 ఎస్. పద్మంధరాదేవి 8-10ఉభయకుశలోపరి-ప్రశ్నోత్తర ఉత్తరాలకు జవాబులు 8-45 లలిత సంగీతం 9-00ఆంగ్లములో వార్తలు 9-25విరామ సంగీతం 9-30 కాహాళి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ.6-30 శుభోదయం. 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని తరంగాలు 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15చతురంగం 7-30 ఆర్.వి. గుడిహాల్ సితార్ 7-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంజలి 8-30 ఎస్ పద్మంధరాదేవి 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలే) 12-15 వార్తలువ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 1-00 వనితావాణి 1-30 గానమధు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి కిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థులకార్య 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే) 8-00 ఎస్. పద్మంధరాదేవి 8-10ఉభయకుశలోపరి-ప్రశ్నోత్తర ఉత్తరాలకు జవాబులు 8-45 లలిత సంగీతం 9-00ఆంగ్లములో వార్తలు 9-25విరామ సంగీతం 9-30 కాహాళి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

9-15 ఉర్దూలోవార్తలు 9-30 కాహాళి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 6-00 మంచి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ బి వలె 9-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి,

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎవలె 2-10 పి. చెల్లప్ప 2-30 పరిసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జానపద గేయాలు 7-45 హైదరాబాద్ ఎ వలె 8-30 పి. చెల్లప్ప 8-45 హైదరాబాద్ ఎవలె 9-15 విశాతరంగిణి 9-30 హైదరాబాద్ ఎవలె 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి. జనగణమన

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ.6-30 శుభోదయం. 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని తరంగాలు 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15చతురంగం 7-30 ఆర్.వి. గుడిహాల్ సితార్ 7-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంజలి 8-30 ఎస్ పద్మంధరాదేవి 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలే) 12-15 వార్తలువ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 1-00 వనితావాణి 1-30 గానమధు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి కిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థులకార్య 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే) 8-00 ఎస్. పద్మంధరాదేవి 8-10ఉభయకుశలోపరి-ప్రశ్నోత్తర ఉత్తరాలకు జవాబులు 8-45 లలిత సంగీతం 9-00ఆంగ్లములో వార్తలు 9-25విరామ సంగీతం 9-30 కాహాళి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.